పరాయి పంచన.. చదువులు!

డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు తీరని కష్టాలు

కొయ్యలగూడెం (గ్రామీణ, ఏలూరు విద్యావిభాగం, బుట్టాయగూడెం, చింతలపూడి టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఒకటి రెండు మినహా మిగిలిన వాటిలో అరకొర వసతులతోనే భావి పట్టభద్రుల చదువులు కొనసాగుతున్నాయి. ఏలూరు, బుట్టాయగూడెం, చింతలపూడి కళాశాలల్లో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మైదానం ఆటలకు అనువుగా లేని పరిస్థితి. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నెలకొన్న వసతి సమస్యలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

సా..గుతున్న నిర్మాణం

బుట్టాయగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 2018లో రూ.కోటి మంజూరయ్యాయి. కేఆర్‌పురం ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో శ్లాబ్ వరకు పనులు చేసి వదిలేశారు. ఆ తర్వాత పట్టించుకున్నవారే లేరు. ఏళ్లుగా ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రస్తుతం పాలిటెక్నిక్ నాటి శిథిల భవనంలో 142 మంది విద్యార్థులతో చాలీచాలని గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. 2009లో మంజూరైన ఈ కళాశాల అప్పటి నుంచి పరాయి పంచనే కొనసాగుతోంది.

అధ్వానంగా మైదానం

పద్దెనిమిదేళ్లుగా..

జిల్లా కేంద్రం ఏలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేదు. అక్కడ 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. పద్దెనిమిదేళ్లుగా జూనియర్ కళాశాల భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఆటస్థలంతో కలిపి 3.5 ఎకరాలు కలిగిన డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి ప్రభుత్వం జీవోలు రూ.12.60 కోట్లు మంజూరు చేసింది. నిధుల విడుదల, టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేసరికి నిర్మాణాలకు మరి కొంతకాలం పట్టే పరిస్థితి.

చింతలపూడిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం తుప్పలు, గడ్డితో అధ్వానంగా మారింది. తాగునీటి కుళాయి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. వర్షం పడితే ఆవరణ మొత్తం చిత్తడిగా మారుతుండటంతో విద్యార్థులు, సిబ్బందికి అగచాట్లు తప్పడం లేదు. భవనం పిల్లర్లు పగుళ్లు తీశాయి.

నేడు నీట్ పీజీ

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు కేంద్రాల్లో ఆదివారం నీట్ పీజీ నిర్వహించనున్నారు. ఏలూరు సమీప సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో 214 మంది, సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో 175 మంది పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష జరగనుండగా.. ఉదయం 7 గంటల నుంచి కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించనున్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మొక్కలు నాటండి

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో నెట్ జీరో ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో శనివారం సమావేశమై మాట్లాడారు. పైలట్ ప్రాజెక్టుగా 51 బడుల్లో 38,560 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కమ్మ** కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 ఆగస్టు 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 92475 20500 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

NOTE: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం) అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

సాగుకు చేయూతనిచ్చి.. మహిళలకు భరోసానిచ్చి!

ఎఫ్‌పీవో ద్వారా వ్యవసాయ పరికరాలు అందజేత

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: సామాన్య కుటుంబాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోంది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించి.. వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. డ్వాక్రా సంఘాల్లోని మహిళా రైతులకు చేదోడుగా నిలిచేందుకు మరో విధానం అమలు చేస్తోంది.

జిల్లాలో డ్వాక్రా	
సంఘాలు:	40,113
సభ్యులు:	4,01,130
మహిళా రైతులు:	73,258

పరికరాలు అందజేత.. జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్‌పీవో) ద్వారా మహిళా రైతులకు వ్యవసాయ పరికరాలు అందిస్తోంది. సాగుకు అవసరమైన పెట్టుబడి సాయం కూడా సమకూర్చుతోంది. చింతలపూడి, ద్వారకాతిరుమల, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, చింతలపూడి, ఆగిరిపల్లి, ఉంగుటూరులలో కస్టం హైరింగ్ కేంద్రాలు(సీహెచ్‌సీ) ఏర్పాటు చేసి మహిళా రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి తెలిపారు.

ఏమేం ఇస్తారంటే?.. పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు, గోనె సంచులు, ఇతర యంత్ర పరికరాలు అందజేస్తారు. దీనితోడు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు ఇస్తారు. వీటిని మహిళా రైతులు వాడుకుని ఎఫ్‌పీవోలకు కిరాయి అప్పగిస్తారు. జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి ప్రాంతాల వారీగా ఏయే పరికరాలు అవసరమో తెలుసుకుంటారు. వ్యవసాయ పరికరాలు అందజేయడం ద్వారా మంచి దిగుబడి సాధించడమే కార్యక్రమ ఉద్దేశమని డీఆర్‌డీఏ అధికారులు పేర్కొంటున్నారు.

ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు పవిత్ర అవరోహణ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లపై ఉంచిన పవిత్రాలను వేడుకగా తొలగించారు. దీంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి.

పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు, పండితులు

ప్రజలకు ఉచిత న్యాయ సేవలందిస్తాం

పెదపాడు, న్యూస్‌టుడే: సమాజంలోని వారందరికీ న్యాయ వ్యవస్థ అందుబాటులో తేవాలన్న లక్ష్యంతో.. ఉచితంగా సేవలందిస్తున్నామని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక ఉద్దేశిత పథకం-2025, న్యాయ అక్షరాస్యతపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. శాశ్వత లోకఅదాలత్ ఛైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి మాట్లాడుతూ.. రవాణా, తపాలా, విద్యుత్తు, పారిశుద్ధ్యం, బీమా, బ్యాంకు, విద్య, వైద్య, స్థిరాస్తి తదితర రంగాల్లో సేవాలోపం జరిగినప్పుడు శాశ్వత లోకఅదాలత్‌ను సంప్రదించాలని సూచించారు.

సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు: కలెక్టర్

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గంలో వచ్చే నెల 1న ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ నాగరాణి తెలిపారు. మొగల్తూరులో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మొగల్తూరులో ఏర్పాట్లు చేస్తున్న హెలిప్యాడ్‌కు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నరసాపురం వెళ్లి పొన్నపల్లి వద్ద సంక్షేమ పింఛన్ల లబ్ధిదారులకు నగదు పంపిణీ చేస్తారన్నారు. అక్కడి నుంచి పడవపై గోదావరిలో ప్రయాణించి వలందరరేవుకు చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తారన్నారు. అక్కడి నుంచి మొగల్తూరులోని పాత కాలువ ప్రాంతంలో 216 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొంటారన్నారు. వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ సమీపంలోని లేఅవుట్‌లో పార్టీ శ్రేణుల సమావేశంలో పాల్గొంటారని, అనంతరం అక్కడి నుంచి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అమరావతి వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

మొగల్తూరులో ర.భ.శాఖ అధికారులకు సూచనలు చేస్తున్న నాగరాణి

రక్షణ చర్యల పరిశీలన..

ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్న పొన్నపల్లి ప్రాంతం, అక్కడ వశిష్ఠ గోదావరి రేవు, వలందరరేవు ప్రాంతాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి అధికారులు పరిశీలించారు. నరసాపురంలో ముఖ్యమంత్రి ర్యాలీ నిర్వహించే మార్గంలో ప్రయాణించి ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై చర్చించారు. కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రక్షణ అధికారి ఇక్బాల్, కలెక్టర్ నాగరాణి, సంయుక్త కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, డీఎస్పీ ఎం.సుధాకరరావు, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, ర.భ.శాఖ ఎస్ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు చేరువలో పెద్దపులి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలంలో మకాం వేసిన పెద్దపులి శనివారం ప్రాజెక్టు సమీపంలో చేగొండపల్లి, కొత్తమామిడిగొంది గ్రామాల మధ్యలో సంచరిస్తున్నట్లు ట్రాకర్ ద్వారా గుర్తించినట్లు పోలవరం అటవీశాఖ అధికారి ఎస్కే.వలీ చెప్పారు. దాని ప్రయాణం ఏటువైపు సాగుతుందో అటవీశాఖ సిబ్బందికి అంతుబట్టకుండా ఉంది. అభయారణ్య పరిధి నుంచి మైదాన ప్రాంతాలకు వస్తుందో లేక గోదావరి దాటి పక్క జిల్లాకు చేరుకుంటుందో తెలియడం లేదు. ప్రస్తుతం ఉడతపల్లి, మెట్టప్పకొట గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు అటవీశాఖ అధికారి ప్రకటించారు.

అదరగొట్టారు.. ఛాంపియన్లుగా నిలిచారు

వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తాచాటిన క్రీడాకారులతో సంఘం ప్రతినిధులు, శిక్షకులు

బాస్కెట్‌బాల్: అండర్-23 విభాగంలో 1) ఏలూరు మహిళల జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. 2) పురుషుల జట్టు రన్నరప్‌గా సరిపెట్టుకుంది.

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తిరుపతి వేదికగా నాలుగు రోజులపాటు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్ విభాగాల్లో జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు. విజేత క్రీడాకారులు, శిక్షకులు, మేనేజర్లు, అధికారులను డీఎస్‌డీవో ఆజీజ్, పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు శనివారం అభినందించారు.

అథ్లెటిక్స్: అండర్-23 పురుషుల హైజంప్‌లో పి.కేసరి చరణ్ స్వర్ణం కైవసం చేసుకున్నారు. 100 మీటర్ల పరుగులో ఎల్.డింపుల్ మహేశ్రీ స్వర్ణం, 400, 800 మీటర్ల విభాగాల్లో వడ్లపల్లి రంజని రజత పతకాలు గెలిచారు.

వెయిట్ లిఫ్టింగ్: అండర్-17 బాలికల విభాగంలో ఎం.పావని, సిహెచ్.కీర్తన స్వర్ణ పతకాలు సాధించారు. జి.పవిత్ర రజతం సొంతం చేసుకున్నారు. అండర్-17 బాలుర విభాగంలో శశివర్ధన్ స్వర్ణం, అండర్-23 పురుషుల విభాగంలో ఎ.కమల్ కార్తిక్ స్వర్ణం, బి.రామకృష్ణ కాంస్యం గెలిచారు. మహిళల అండర్-23 విభాగంలో ఆర్.అను, కెజెన్ ఆర్.లక్ష్మి, రజత పతకాలు సాధించారు.

బాక్సింగ్: అండర్-17 బాలుర విభాగంలో రంజిత్ కుమార్ స్వర్ణ పతకం సాధించారు.

చదరంగం: వై.ప్రేమ రక్షిత బంగారు పతకం కైవసం చేసుకున్నారు.

సమావేశాలు సరే.. సొమ్ములు ఏవీ..

ప్రధానోపాధ్యాయులకు గుదిబండగా క్లస్టర్ సమావేశాలు

చింతలపూడి, ఉంగుటూరు, న్యూస్‌టుడే:

● చింతలపూడి మండలంలోని ఒక క్లస్టర్ కాంప్లెక్స్‌లో ప్రతి సమావేశానికి 256 మంది ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. గతేడాది ఏడు సార్లు నిర్వహిస్తే రూ.46 వేలు ఖర్చయింది. ఈ ఏడాది జరిగిన సమావేశానికి మరో రూ.4 వేలు ఖర్చయ్యాయి. గతేడాది కాలంగా సమగ్ర శిక్షా నుంచి ఆ నిధులు విడుదల కాకపోవడంతో ఇంకా ఖర్చులు భరించలేని ప్రధానోపాధ్యాయుడు వాపోతున్నారు.

…ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలు మెరుగుపరచుకోవడానికి, విద్యార్థులకు ఆకట్టుకునేలా బోధన చేయడానికి నెలకోసారి క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తుంటారు. సకాలంలో గ్రాంట్లు విడుదల చేయకపోవడంతో నిర్వహణ ఖర్చులు సొంతంగా భరించాల్సి వస్తోందని జిల్లాలోని క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మన్లు వాపోతున్నారు.

గతంలో 111 స్కూల్ కాంప్లెక్సులుండగా విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో వాటిని తగ్గించి సమావేశాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో అన్ని ఉన్నత, పీఎంశ్రీ, ఎంపీఎస్, ఎంపీయూపీ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతి నెలా క్లస్టర్ సమావేశాలు నిర్వహించాలి. ఈ విద్యా సంవత్సరం ఇప్పటికే వాటిని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలల ఎస్జీటీలకు ప్రత్యేకంగా, ఉన్నత పాఠశాలల సబ్జెక్టు టీచర్లకు వేర్వేరుగా క్లస్టర్ సమావేశాల్లో ఆర్పీలు, డీఆర్పీలు వీరికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఒక్కో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి దీని పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులంతా హాజరవుతారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఒక్కో క్లస్టర్ కాంప్లెక్స్‌లో సమావేశాల నిర్వహణకు ఉపాధ్యాయుల సంఖ్యను బట్టి ఏడాదికి రూ.30 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చవుతాయి. ఈ గ్రాంట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో క్లస్టర్ కాంప్లెక్సుల ఛైర్మన్లుగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులపై భారం పడుతోంది.

జిల్లాలో 1,748
పాఠశాలలు,
70కి పైగా క్లస్టర్ కాంప్లెక్సులు కొనసాగుతున్నాయి.

ఖర్చులెలా భరించాలి

విద్యా సంవత్సరంలో పది క్లస్టర్ సమావేశాలు నిర్వహించాలి. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమావేశాలకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో సమావేశాలు ఇటీవలే ప్రారంభమయ్యాయి. హాజరైన గురువులకు టీ, స్నాక్స్ ఇవ్వాలి. మరోవైపు ప్రశ్నపత్రాల తయారీ, టీఎల్ఎం పరికరాలు రూపొందించడానికి ఇంకా క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మన్లు వారి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేయడానికి రవాణా భత్యానికి ఈ నిధులు వినియోగించాలి. గ్రాంట్లు సకాలంలో రాకపోవడంతో ఈ కార్యక్రమాలు మొక్కుబడిగా మారుతున్నాయి. వీటిపై పర్యవేక్షణ ఉండటం లేదు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల నిధులు త్వరలోనే విడుదలవుతాయని సమగ్ర శిక్షా అధికారులు చెబుతున్నారు.

WANTED

1. PALM OIL PRODUCTION MANAGER: With 5 Years Experience able to manage Production Activities to work in Ghana, West Africa

2. PALM PLANTATION SUPERVISORS: Having Experience in Growing Palm Plantation to work in Ghana, West Africa.

Contact:9494959595
Email: rvripl@gmail.com
Address:
2-1-59, Opp:Subhadra Arcade Complex, 4th floor, Bhanugudi Junction, Kakinada-533004

క్రీడలతోనే విద్యార్థుల సమగ్ర వికాసం

ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: విద్యార్థుల సమగ్ర వికాసంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని ఏపీనిట్ డీన్ పరిశోధన, సంప్రదింపుల విభాగం జి.రవికిరణ్ శాస్త్రి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్(ఏపీనిట్)లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నిట్ డీన్ విద్యార్థి (సంక్షేమ విభాగం) కె.హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జి.రవికిరణ్ శాస్త్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మద్దిలో సువర్చలా హనుమద్ కల్యాణం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సువర్చలా హనుమద్ కల్యాణం వేడుకగా నిర్వహించారు. పవన సుతునికి ఉదయం పంచామృతాభిషేకం చేశారు. వేలాది మంది భక్తులు స్వామిని దర్శించి ఆలయంలో ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.వి.చందన దర్శించారు. ఈ సందర్భంగా ఆయన గర్భాలయంలో ఆంజనేయస్వామి కొలువై ఉన్న మద్ది చెట్టు, ఆలయ ప్రాంగణంలోని మరో మద్ది చెట్టును ఆయన పరిశీలించారు.

నవోదయ/సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ కోచింగ్

సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్‌లో 100 లోపు ర్యాంకులు
నవోదయ ఎంట్రన్స్ 2026లో జిల్లా ఫస్ట్ సాధించిన

నాగార్జున అకాడమీ, ఏలూరు
సెల్: 92466 62706

ఆదర్శనేత విగ్రహావిష్కరణ



అంతులేని ప్రజాదరణతో 5 సార్లు శాసనసభ్యునిగా గెలిచి, సుదీర్ఘ రాజకీయ జీవితంలో
మచ్చలేని నాయకునిగా నిలిచి, తుదిశ్వాస వరకు ప్రజాజీవితంలో నిస్వార్థ సేవలందించి,
అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించిన మీ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం.
మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ.. నివాళులర్పిస్తున్నాము.

కొవ్వూరులో విగ్రహావిష్కర్త:
శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి

తదుపరి దొమ్మేరులో, విగ్రహావిష్కర్త:
శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు

తేది.30.08.2026 ఆదివారం ఉదయం గం.10.55 ని.లకు

విచ్చేయు అతిథులకు ఆత్మీయ ఆహ్వానం...

కీ॥శే॥ శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు గారు
మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు (కృష్ణబాబు)

కృష్ణబాబు గారి అభిమానులు

EENADU e Classifieds

AUTO

CAR DECORS

ఏలూరు, సత్రంపాడు
శ్రీ కార్ టెక్
కార్ యాక్సరీస్, స్పేర్ పార్ట్స్, టైర్స్, మెకానిక్ షాపులోని మిషనరీ, ఫర్నీచర్, షెడ్డుతో సహా విడివిడిగా అమ్మబడును.
94949 43355

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

గత 30 సంవత్సరాలుగా కేబుల్ ఇంటర్నెట్ రంగాలలో ఎంతో అనుభవం కలిగిన TCN తణుకు వారి అనుబంధ సంస్థ WAVE FIBER (P) LTD, HIGH SPEED INTERNET ప్రొవైడర్ మీ ప్రాంతాలలో ఛానల్ పార్టనర్/ ఫ్రాంచైజ్‌లకు ఆహ్వానం. కావలసిన వారు సంప్రదించగలరు. Cont: 79953 44414.

ప్రముఖ కం॥ Eternal Nutricareవారి మిల్లెట్ బిస్కట్లు, లడ్డూలు ఇతర ప్రొడక్ట్‌కు ఏరియా వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 9063375585, 6302017482.

BUSINESS OFFER

ప్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనరీ బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

PUMPS

HDPE పైపులలో No.1 పైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ వారి రిలయన్స్ HDPE పైప్ ఒరిజినల్ రా మెటీరియల్‌తో XFLO టెక్నాలజీతో (లోపల వైట్‌లేయర్) తయారు అయిన పైపు రిలయన్స్ HDPE పైపు లోపల వైట్‌లేయర్ ఉండటం వలన ఆరోగ్యకరమైన అన్నీ త్రాగునీటి అవసరాలకు వాడతగినది. సబ్‌మెర్సిబుల్ పంపులుకు డెలివరీ పైపుగా వాడుటకు ధృడమైన దీర్ఘకాల మన్నిక కలిగి 5 సంవత్సరాల వారంటీ కూడ కలదు. భారత్ ఇంజినీరింగ్, పవర్‌పేట, ఏలూరు. ✆ 93933 33169, 93983 12369.

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీవర్క్స్ ★ 25సం॥ల అనుభవం ★5సం॥ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ ✆ 9494002285, 9951607504.

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★ 25సం॥ల అనుభవం, 5సం॥ల గ్యారంటీ ★ వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్★ చెదలు, బొద్దింకల నివారణ 94940 02285, 99516 07504.

INDUSTRY

మీయొక్క నడుపుచున్న ఏదైనాపరిశ్రమ అమ్మలన్నా కొనుగోలు చేయాలన్నా మమ్మల్ని సంప్ర: మేముమీకు సరైన అమ్మకుందారు, కొనుగోలుదారుని గోప్యతతో సమకూర్చగలం. 9182673447.

MACHINERY FOR SALE

సబ్‌మెర్సిబుల్ సర్వీస్ సెంటర్‌కు పనికివచ్చు వర్క్‌షాపు మిషనరీ లేత్, డ్రిల్లింగ్ మిషన్, హైడ్రాలిక్, ఎయిర్‌కంప్రెసర్, టూల్ గ్రైండర్ అమ్మకమునకు కలవు. ఏలూరు పవరుపేట ✆ 94407 66789

REAL ESTATE

విశాఖపట్నం, మధురవాడ, సింహాచలం, ఆనందపురం, భోగాపురం ఏరియాల్లో ప్లాట్స్ కొనాలన్నా అమ్మాలన్నా సంప్రదించండి ✆ 8790921259.

FLAT FOR SALE

శ్రీసాయితేజ రెసిడెన్సీనందు 3 BHK 1650 Sft ఫ్లాట్ ఏలూరు సత్రంపాడు పంచాయితీ ఆఫీస్ ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగాకలదు ✆ 8885511544

ఏలూరు, సత్రంపాడులో 1250చ॥గ॥లలో గల డబల్ బెడ్‌రూమ్ (2BHK) ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 83096 20678, 94402 21547.

ఏలూరు దొండపాడు దత్తాశ్రమం వద్ద శ్రీ టవర్స్ అపార్ట్‌మెంట్ 1వ ఫ్లోర్ 3BHK (పోష్) ఫ్లాట్ 2700 sft ఫ్లాట్ అమ్మకము. ✆ 94401 54567.

HOUSE FOR SALE

Spacious Ind. House 2BHK Independent 330 Sq.Yds Sale. 2 Sides Rds. N/S. at Vidyanagar, Eluru. 7673915540/ 8106357617.

ఇల్లు (బంగ్లా) అమ్మకం
తణుకు బ్యాంక్ కాలనీలో అత్యంత సుందరంగా నిర్మించిన బంగ్లా అమ్మకానికి ఉంది.
వివరాలు: 6 బెడ్రూమ్స్ + రెండు రెండు బెడ్ రూమ్‌లకు అటాచ్ బాత్రూమ్స్.
రెండు ఫ్లోర్లలోనూ పెద్ద హాల్స్, రైల్వే స్టేషన్ నుండి 15-20 నిమిషాల దూరంలో...
మాత్రమే. ప్రశాంతమైన, ప్రతిష్ఠాత్మకమైన ప్రాంతంలో ఉన్న ఈ బంగ్లాను కొనడానికి ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన నంబరు
83691 57421

ఏలూరు దక్షిణపు వీధి, పల్లపు వీధి నాపరాళ్ళ సందులో 80 చ॥గ॥ రెండు అంతస్తుల బిల్డింగ్ నెలకు 12వేలు అద్దె వస్తుంది అమ్మకము. ✆ 98482 12766

290 గజాల తూర్పు ముఖ స్థలం విశాలమైన పార్కింగ్, మెయిన్ రోడ్డు నుండి 4వ ఇల్లు రత్న బేకరీ సమీపంలో నివాస & కమర్షియల్ అవసరాలకు ప్రైమ్ లొకేషన్ RR పేట ఏలూరులో ఇల్లు అమ్మకానికి కలదు గజం 70000/-. ఫోన్: 9000011686

భీమవరం- SRK కాలేజి నుండి 500 మీటర్లు మాత్రమే ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. వివరాలకు సెల్: 98710 00826.

ఏలూరు- కండ్రిగగూడెం భారత్‌గ్యాస్ గొడౌన్ ప్రక్కన 1700 చ॥అ॥ల్లో నిర్మించిన G+1 బిల్డింగ్ అన్ని వసతులతో అనువైన ధరతో సంప్ర: ✆ 92466 63199.

తణుకు అత్యంవారి వీధిలో MRO ఆఫీసుప్రక్కన 214 చ॥లలో ఉన్న 2 స్టెయిర్స్ పు॥షే॥ బిల్డింగ్ అమ్మకం (నోబ్రోకర్స్) 94401 33730, 98488 65490

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

Land For Sale
తాడేపల్లిగూడెం NIT కి 1 KM దూరంలో TIDCO ఇళ్ళకు చేర్చి రంగనాథరాజు గారి గెస్ట్‌హౌస్ దగ్గర్లో L.అగ్రహారం పంచాయతీ పరిధిలో R.S. No. 397, 398లో 9 ఎకరాల భూమి లేఅవుట్, కార్పొరేట్ స్కూల్స్, కార్పొరేట్ హాస్పటల్స్, గొడౌన్స్, ఇండస్ట్రీస్ వంటి వాటికి అనుకూలమైన భూమి అమ్మకమునకు కలదు.
Contact:
78932 22223 (సత్తి వెంకట రామకృష్ణారెడ్డి)
95532 22223 (సత్తి నాగేంద్ర కృష్ణారెడ్డి)
94403 64063 (సత్తి వెంకటేశ్వరరెడ్డి)

పొలము అమ్మకం
పొలం అమ్మకం... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడేపల్లిగూడెం పట్టణంలో కొండాలమ్మ గుడి రోడ్, NIT కాలేజీ దగ్గర నుంచి ఒక కిలోమీటర్ దూరంలో రాజీవ్ గృహకల్ప దగ్గర 10 ఎకరాల 50సెంట్లు పొలం (ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలకు అనువైన) అమ్మకమునకు కలదు. మరియు అదే ప్రాంతంలో కమర్షియల్ ఫ్యాక్టరీలు రన్ చేయుటకు అనువుగా ఉన్న రెండు ఫ్యాక్టరీలు 100 కేవీ 100 కేవీ పవర్‌తో అద్దెకు కలవు. ఆసక్తిగలవారు సంప్రదించండి.
సత్తి వెంకటేశ్వర రెడ్డి
(ఐరన్ షాప్ రెడ్డిగారు)
94403 64063
77994 50999

మొగల్లు / శిస్నెరపురం అత్తిలి మండలం. సాగుభూమి 1.09ఎ.రోడ్డుకు దగ్గర, మంచి నీటి సదుపాయము కలిగినది. ✆ 9963491424.

రాజమండ్రిలో స్థలం అమ్మకానికి ఆదిత్య నగర్, హుకుంపేట గ్రామం, మోరంపూడిలో 761 చ. గజాల రెసిడెన్షియల్ స్థలం అమ్మకానికి. West Facing | వాస్తు అనుకూలం మంచి రోడ్డు సౌకర్యం. నివాసం, అపార్ట్‌మెంట్లు లేదా పెట్టుబడికి అనుకూలం. ఫోన్: 9493276269

నరసాపురం శివారు మంగళగుంటపాలెం గ్రామం 6 ఎకరాలు స్థలం చెరువు ఏక్రప్తి సీతారామపురం, కొప్పారు R&B రోడ్ ప్రక్కన అమ్మబడును. 97018 41889.

నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామంలో హైస్కూల్ ప్రక్కన 83 సెంట్ల భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్ర: 96403 17016.

ఏలూరు, జంగారెడ్డిగూడెం రోడ్డు ముందూరులో రోడ్ ఫేసింగ్ కలది 5 ఎకరముల పొలం అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 96666 48969.

ప॥గో॥ జిల్లా, కైకరంలో 2 ఎకరాల పల్లపు సాగు భూమి అమ్మకమునకు కలదు. Contact: ✆ 93984 69649

పొలం అమ్మకం
పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం, ములపర్రు గ్రామంలోని (సిద్దాంతం కొడమంచిలి రోడ్డు ఫేసింగ్) ఐదు ఎకరాల నాలుగు సెంట్లు వరిభూమి, 250 కొబ్బరిచెట్లు మరియు అన్ని హంగులతో ఉన్న వరి భూమి అమ్మకమునకు కలదు. కావలసిన వారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించండి.
Cell
90001 44721

PLOT FOR SALE

ఏలూరు సత్రంపాడు విద్యుత్‌నగర్‌లో 45 అ॥వె॥ X 61 అ॥పొ॥ గల 305 చ॥గ॥ 37 సం॥లు పాత బిల్డింగ్ డెవలప్‌మెంట్, అమ్మకము. ✆ 94930 04463.

ఏలూరు- తూర్పువీధి డాక్టర్ యూసఫ్ గారి సందులోని 812 చ॥గ॥లు ఖాళీ స్థలము అమ్మబడును. Cont: 80748 55616, 99892 98834.

ఏలూరు N.R. పేట NRI జూనియర్ కాలేజి ఎదురుగా 79 చ॥గ॥ కమర్షియల్‌గా ఉపయోగపడే కార్నర్ స్థలం అమ్మబడును. ✆ 80082 77252.

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 81849 48418 (నో బ్రోకర్స్).

తణుకు సజ్జాపురం పార్క్ వీధిలో పడమర ఫేసింగ్ (30x55) 183 చ॥గ॥ స్థలం బిల్డింగ్‌తో సహా అమ్మకంనకు కలదు. సెల్: 88855 57755.

GNT-VIJ హైవేలో, కాజా టోల్‌గేట్, నాగార్జున యూనివర్సిటీ, జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, ORR, IRR, బటర్‌ఫ్లై జంక్షన్, ITపార్క్స్ దగ్గరలో 20 ఎకరాల CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70% బ్యాంక్‌లోన్ సౌకర్యంతో. 7799334555

భీమవరం, పాలకొల్లు మెయిన్ రోడ్‌లో లంకలకోడేరు దగ్గర 30ft Road E&W ఫేసింగ్ 225 చ॥గజాల స్థలం అమ్మకమునకు కలదు. 98664 77666.

ఏలూరు, హనుమాన్ నగర్‌లో పడమర ఫేస్ ఇంటి స్థలం 30 అడుగుల రోడ్డులో 216.66 చ.గ అమ్మకమునకు కలదు Contact no: 9866472421

ఏలూరు- శాంతినగర్ 7వ రోడ్ చివర DTCP అప్రూవల్‌తో 270 గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సెల్: 98856 61999.

తాడేపల్లిగూడెం నుండి నల్లజర్ల వెళ్లే మెయిన్‌రోడ్ పెదతాడేపల్లి దగ్గరలో తూ॥ఫే॥ సిమెంట్ రోడ్డు కల్గిన 330 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 96403 17016

నల్లజర్ల డాల్ఫిన్ వాటర్ ప్లాంట్ రోడ్ నందు 11 సెంట్లు ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ 98484 24284.

తాడేపల్లిగూడెం కొత్త బైపాస్ బ్రిడ్జి దగ్గర 600 మరియు 300 చ. గజాలు ఖాళీ స్థలం అమ్మకం. ✆ 63058 79275.

కాకినాడ, నాగమల్లితోట, Opp:ఆశ్రమం స్కూల్‌రోడ్ బోట్‌క్లబ్ దగ్గరలో 600గ॥ స్థలం, చుట్టూ కాంపౌండ్‌వాల్‌తో ఉన్నది అమ్మకం. 9989520123, 8144023456

ఏలూరు, వెన్నవల్లివారిపేట, సెయింట్స్ జాన్ స్కూల్ వద్ద టీచర్స్ కాలనీలో 300చ॥గ॥ (తూర్పు & దక్షిణం ఫేసింగ్)తో ఖాళీ స్థలం బ్యాంకు ఆక్షన్ ద్వారా అమ్మకంనకు కలదు. సంప్ర: 83415 66298

COMMERCIAL SPACE FOR SALE

నల్లజర్ల అచ్చన్నపాలెం హైవే ఆనుకుని 2.5 ఎకరాల కమర్షియల్ భూమి అమ్మకం. ✆ 63058 79275.

LEASE

ఏలూరు - మినిబైపాస్ రోడ్ గ్రీన్‌సిటీ దగ్గరలో 35000 SFT బిల్డింగ్ రెసిడెన్షియల్, విద్యాసంస్థలకు అనువైనది లీజుకు ఇవ్వబడును. ✆ 83286 05864.

PROPERTY FOR SALE

పిఠాపురం రోడ్, పండూరు గ్రామం దగ్గర, గోర్స గ్రామం కొత్త రామాలయం ఎదురుగా ఉన్న 1.58 సెంట్లు (76.5 గజాలు, 1400 చ.అ.) స్వతంత్ర భవనం (గ్రౌండ్ ఫ్లోర్‌లో 4 షాపులు, ఫస్ట్ ఫ్లోర్‌లో 2 బెడ్‌రూమ్ ఇల్లు) ₹22 లక్షలకు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9666526914

TO LET

వేగవరం, నోవా కాలేజ్ దగ్గర 3 గదుల ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కలదు. నెలకు ₹3,200/-, 24 గంటల బోరు నీరు, ప్రశాంతమైన వాతావరణం. సంప్రదించండి: 9666526914

COMMERCIAL

ఏలూరు బెనర్జీపేట సత్యనారాయణ Theatre దగ్గర కమర్షియల్ బిల్డింగ్ (Old Bhashyam School building) లీజ్‌కి కలదు. స్కూల్స్‌కి, కాలేజీలకు, హాస్టల్స్‌కి / హాస్పిటల్స్‌కి, హోటల్స్‌కి అనువుగా ఉండును. ✆ 94927 27957.

15,500 అడుగుల గొడౌన్ 70 సెంట్లలో 100KV కరెంట్, వాటర్‌తో అన్ని వసతులగల గొడౌన్ ఇండస్ట్రీకు అద్దెకు ఇవ్వబడును. వెంకట్రామపురం, సిద్ధాంతం రోడ్, పెద్దింట్లమ్మ గుడి దగ్గర, మెయిన్‌రోడ్ దగ్గరగా కలదు. ✆ 99630 15994.

JOBS

Wanted Generator Marketing Sales Executives, Service Engineers and Freshers can also apply. Work Place: Bhimavaram Town. Local Candidates Preferable. Srivatsasa Energy Pvt Limited. Contact: 73309 18143 Mail ID: srivatsasaes@gmail.com

కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను(M/F) Premalatha Super Speciality Dental Clinic, Nuzivid. లోకల్‌వార్కి ప్రాధాన్యత. 9848470700

ఏలూరులో హోటల్ / డ్రింక్ షాప్ నందు పనిచేయుటకు క్యాషియర్లు, సేల్స్‌మెన్స్ కావలెను. సంప్రదించండి. ✆ 63025 44456, 94411 66829.

అర్జెంటుగా కావలెను:- తూర్పు & పశ్చిమ గోదావరి జిల్లాలో ఔట్‌సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో కొన్ని డిపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ కంప్యూటర్ & డేటా ఎంట్రీ (DEO's) రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్, పర్క్ ఇన్‌స్పెక్టర్స్ & సర్వేయర్స్, అటెండర్స్, సూపర్‌వైజర్స్. Q:10th, ఇంటర్, ITI, ఎనీడిప్లమో, ఎనీబిటెక్, ఎనీడిగ్రీ, PG, MCA, MBA, (M/F) Age:18to42 జీ:20to60K ✆ 7036613444.

హైదరాబాద్‌లో పనికి ఆడ వంట మనిషి కావలెను. వయస్సు 45సం॥లోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 25,000/- - 30,000/- ✆ 7675053251.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం HYD కొరకు సూపర్‌వైజర్లు, అడ్మిన్లు(Male) కావలెను Age: 30 to 50 భోజనం, వసతి, మంచిజీతం కలదు. నాగోల్. 9441381122.

మా కంపెనీలో తెలంగాణ, హైదరాబాద్ ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ వర్క్ ఏజెంట్స్ కావలెను. శాలరీ: 18,000. కాంటాక్ట్: 91546 31383.

సీసీటీవీ & నెట్‌వర్కింగ్ వర్క్‌కి ఎక్స్‌పీరియన్స్‌డ్ మరియు ఫ్రెషర్స్ కావలెను (లొకేషన్: హైదరాబాద్, చెన్నై) ✆ 9731722666 / 9731567105

తెలుగు మ్యారేజ్‌బ్యూరో రాజమండ్రి బ్రాంచ్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళా అభ్యర్థులు కావలెను. సంప్ర సెల్: 98851 41567, 80740 26851

ఏలూరు, తాడేపల్లిగూడెంలలో ప్రముఖ యూజ్డ్ టూవీలర్ కన్సల్టెన్సీ నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ: 12 నుండి 16 వేలు. ✆ 90520 23451.

ఏలూరు సత్రంపాడు చెప్పుగాగుగ షాపులో చేయుటకు ఫీల్డ్ మార్కెటింగ్ ఏజెంట్ కావలెను. అర్హత అనుభవంను బట్టి శాలరీ+ ఇన్‌సెంటివ్ ✆ 91007 77630.

విజయవాడ, కొటక్‌లైఫ్ బ్యాంక్ నందు ఎడ్వయిజర్‌గా కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు స్త్రీ/పురుష రిటైర్డ్ ఎంప్లాయిస్, LIC ఏజెంట్లు, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావలెను. Qlf: X. ✆ 76739 26517

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

DDU GKY Skil డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కొరకు స్టాఫ్ కావలెను. స్పోకెన్ ఇంగ్లీష్, సెంటర్ ఇన్‌ఛార్జి, హాస్టల్ వార్డెన్, MS ఆఫీసు Exp. ✆ 94400 07007, Tanuku.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

ఏలూరు జిల్లాలో పనిచేయుటకు రోడ్ వర్క్స్‌లో అనుభవం ఉన్న డిప్లమో ఇన్ సివిల్ వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్ ✆ 90004 27205.

Hydలోని ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో స్టాల్‌బాయ్స్ సూపర్‌వైజర్స్ (ఫ్రెష్/Exp) కావలెను. జీ: 18K, 12గం॥ ఫ్రీ వసతి+భోజనం. 9666934949/9963165905.

WANTED
భీమవరంలోని ప్రముఖ ఆక్వా కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
JK Sea Foods
Mantevarithota Bypass Road, Bhimavaram.
సంప్ర: 98258 15479

MARKETING/ SALES

PAYTM పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో వర్క్ చేయుటకు Male ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q:10+జీతం. ఇన్‌సెంటివ్స్‌తో 30,000/- వరకు. ✆ 91219 69299, 93900 14213.

SECURITY GUARDS

జై గణేష్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో భీమవరంలో సెక్యూరిటీ Guards 50 మంది, 8గం డ్యూటీ, జీతం చేతికి ₹12500/, Supervisors 9మంది, జీతం ₹17000/, SO (Ex-Service), జీతం ₹25000/.W/H, PF&ESI Co.చే కట్టబడును, డ్యూటీలో ఉచిత భోజనం, నివాసం ఉచితం. ✆ 99080 10034.

WEB DESIGNERS & DEVELOPER

Full-Time Software Development/Production Support Staff needed for a software firm in Bhimavaram; 1 Year Contract. Possible Extension. Any Degree; English; Windows/MS Office; ₹18,000/month; Java/SQL preferred; 1-month probation; only Bhimavaram candidates; Contact: +91 70132 92048

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.55 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

పాల సేకరణ ధర పెంపు

సెప్టెంబరు 1 నుంచి అమలు

విజయవాడ, న్యూస్‌టుడే: పాల సేకరణ ధరను లీటరు రూ.88కు పెంచడంతో లక్షన్నర మంది పాడి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. విజయవాడ చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ ప్రాంగణంలో పాలక మండలి సమావేశం శనివారం నిర్వహించారు. పాల సేకరణ ధర పెంపుపై చర్చించారు. ప్రస్తుతం గేదె పాల సేకరణ ధర 10 శాతం వెన్న ఉన్న లీటరు పాలకు రూ.85 ఇస్తుండగా, అదనంగా రూ.3 పెంచడం వల్ల రూ.88కి చేరింది. ఆవు పాల ధర లీటరు రూ.25లు ఉండగా, ఇప్పుడు రూ.4 పెంచడంతో లీటరు పాల సేకరణ ధర రూ.29కి చేరింది. పెంచిన ధరలు సెప్టెంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నాయి.

మన్యంలో కంటెయినర్ హౌస్..!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలోని బుట్టాయగూడేనికి చెందిన కరాటం టెముజిన్ అనే రైతు తన వ్యవసాయ భూమిలో వినూత్నంగా ఆధునికమైన కంటెయినర్ హౌస్‌ను నిర్మించుకున్నారు. అందుకు ఓడల తయారీకి వినియోగించే సామగ్రిని ఉపయోగించారు. గది లోపల ఏసీ తదితర ఖరీదైన సకల సదుపాయాలను ఏర్పాటు చేశారు. సుమారు రూ.9 లక్షల వరకు ఖర్చు అయ్యిందని ఆయన తెలిపారు. ఇంటి చుట్టూ పూలు, పండ్ల మొక్కలు వేసి పచ్చదనాన్ని తీసుకొస్తానని పేర్కొన్నారు. అతిథి గృహంగా వినియోగించేందుకు దీనిని నిర్మించినట్లు చెప్పారు.

స్పోర్ట్స్ ఎక్సలెన్స్ పురస్కారాల ప్రదానం

అవార్డు గ్రహీతలతో డీఈవో వెంకట లక్ష్మమ్మ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, వ్యాయామోపాధ్యాయులకు స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మ శనివారం స్పోర్ట్స్ ఎక్సలెన్స్ పురస్కారాలు ప్రదానం చేశారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో అయిదు పాఠశాలలు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ పురస్కారాలకు ఎంపికైనట్లు చెప్పారు. పెదవేగి, వట్లూరు అంబేడ్కర్ గురుకులాలు, కామవరపుకోట జడ్పీ ఉన్నత, జంగారెడ్డిగూడెం బాలుర ఉన్నత, ఏలూరు కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామోపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

9 నుంచి రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు

అధికారులతో సమీక్షిస్తున్న వెట్రిసెల్వి

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సెప్టెంబరు 9 నుంచి 30 వరకు రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలన్నారు కలెక్టర్ వెట్రిసెల్వి. స్థానిక కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో శనివారం ఆమె సమావేశమై మాట్లాడారు. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రొటీన్ రిచ్ ప్లేట్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి మాతృ యోజనపై అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. ఐటీడీఏ పీవో రాములు నాయక్, ఐసీడీఎస్ పీడీ శారద, డీపీవో మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బస్ నుంచి దూకిన మహిళకు తీవ్ర గాయాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నడుస్తున్న బస్ నుంచి అకస్మాత్తుగా కిందకు దూకేయడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. బుట్టాయగూడెం మండలం జైనవారిగూడెం గ్రామానికి చెందిన వాసిరెడ్డి పల్లాలమ్మ నరాల సంబంధ సమస్యతో బాధపడుతున్నారు. ఆమెను ఏలూరు ఆసుపత్రిలో చూపించేందుకు శనివారం ఉదయం కుమారుడు అనిల్, కుటుంబ సభ్యులు కలిసి జంగారెడ్డిగూడెంలో ఆర్టీసీ బస్ ఎక్కారు. మార్గంమధ్యలో బొర్రంపాలెం అడ్డరోడ్డు సమీపంలో బస్ డోర్‌లో నుంచి పల్లాలమ్మ ఒక్కసారిగా కిందకు దూకేశారు. దీంతో ఈమె ఎడమ చేయి విరిగింది. వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్‌లో జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎముకల వైద్యం అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నారు.

ప్రయాణంలో మారిన బ్యాగులు

☛ ల్యాప్‌టాప్ ట్రాకింగ్‌తో వెలుగులోకి..

పోలీసుల సమక్షంలో గుప్తాకు బ్యాగు అందిస్తున్న శివప్రసాద్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన ముఖేశ్ గుప్తా భీమవరం నుంచి విజయవాడకు బస్సులో శనివారం ప్రయాణించారు. కలవపూడి సత్రానికి చెందిన శివప్రసాద్ అదే బస్సులో ప్రయాణిస్తూ ముదినేపల్లి వద్ద నిద్రమత్తులో పొరపాటున గుప్తా బ్యాగ్ తీసుకుని దిగిపోయారు. గుప్తా విజయవాడలో బస్సు దిగాక బ్యాగ్ కనిపించకపోవడంతో దానిలో ల్యాప్‌టాప్‌ను జీపీఎస్ ట్రాకింగ్ చేశారు. అది కలవపూడి సత్రంలోని సాయి లక్ష్మి రెస్టారెంట్ వద్ద ఉన్నట్లు గుర్తించి ఆన్‌లైన్‌లో ఫోన్ నంబరుతో రెస్టారెంట్ యజమానిని సంప్రదించగా.. బ్యాగు మారినట్లు శివప్రసాద్ గుర్తించారని, దీనిని పోలీసు స్టేషన్లో అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో గుప్తా ముదినేపల్లి పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది సమక్షంలో బ్యాగ్‌ను గుప్తాకు అప్పగించారు. బ్యాగులో ల్యాప్‌టాప్, బంగారు గొలుసు, రెండు బ్రాస్‌లెట్లు ఉన్నాయి. నిజాయతీగా బ్యాగ్‌ను అప్పగించిన శివ ప్రసాద్‌ను ఎస్సై అభినందించారు.

స్థానిక ఎన్నికల అడ్డగింతకు వైకాపా యత్నం: బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి ఆరోపించారు. ఏలూరు పరిధి గాయత్రి నగర్‌లో ఆర్థిక సంఘం నిధులు రూ.19.40 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని శనివారం ఆయన ప్రారంభించారు. స్థానిక ఎన్నికలు ఆలస్యమయ్యేలా వైకాపా న్యాయస్థానాల్లో కేసులు వేసిందని ధ్వజమెత్తారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. నాయకులు పార్థసారథి, శివప్రసాద్, వెంకటరత్నం, పెదబాబు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

ASRAM

ప్రకటన

మెస్సర్స్ అల్లూరి సీతారామరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ (ASRAM) (హాస్పిటల్ & మెడికల్ కాలేజ్) తరపున ఆంధ్రప్రదేశ్‌లోని SEIAA ద్వారా సంస్థకు Environmental Clearance (EC) మంజూరైన విషయాన్ని సంతోషంగా తెలియజేస్తున్నాము. SEIAA /AP/INFRA2/EEC/EL/06/2026/2695/ 292.17&292.09 తేదీ 23-07-2026 ప్రకారం మాల్కాపురం గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లాలో చేపట్టనున్న కళాశాల మరియు ఆసుపత్రి విస్తరణ ప్రాజెక్టుకు మొత్తం 2,11,585.96 ,చదరపు మీటర్ల నిర్మిత విస్తీర్ణంతో పర్యావరణ అనుమతి మంజూరైంది. పర్యావరణ అనుమతి (EC) ప్రతిని PARIVESH పోర్టల్ మరియు MOEF&CC వెబ్‌సైట్ ద్వారా పరిశీలించవచ్చు

డా.కె.హనుమంతరావు
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO)

పురుగుల మందు తాగి ఆత్మహత్య

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెదపాడు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సకలకొత్తపల్లికి చెందిన బి.సుబ్బారావు(59) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబానికి భారంగా మారుతున్నానని భావించిన ఆయన.. శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ సుబ్బారావు మృతి చెందారు.

దంపతుల గల్లంతు.. భర్త మృతదేహం లభ్యం

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం చించినాడ వంతెన పైనుంచి ఈ నెల 27న గోదావరిలో దూకి గల్లంతయిన దంపతుల్లో భర్త ధనసాయికృష్ణ మృతదేహాన్ని బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి సమీపంలో శనివారం గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య శిరీష ఆచూకీ లభించకపోవడంతో ఆమె కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నదిలో గాలిస్తున్నాయని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

92.7FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
వెబ్‌సైట్ : https://www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం : అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, పవర్ పేట, ఏలూరు-534002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : ఏలూరు.

గొట్టిపాటి రత్న కుమారి మరియు వడ్లపూడి నిర్మల గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **20-08-2026** వ తేదీన జారీ చేసిన విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ ఋణ విముక్తి హక్కు వినియోగించుటలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడినది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-ఋణ గ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించబడిన స్థిరాస్తులు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికన ది.**15-09-2026** వ తేదీన ఉ॥ 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకూ విక్రయించబడును. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు బకాయిసొమ్ము ది.13-04-2023 & 12-12-2023 నాటికి **రూ.1,33,39,773/- (అక్షరాల ఒక్క కోటి ముప్పైమూడు లక్షల ముప్పైతొమ్మిది వేల ఏడు వందల డెబ్బైమూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మరియు ఇతరు ఋసుములు వసూలు కోసం ఈ విక్రయం జరుగుతుంది. దీనికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

అగ్రిమెంట్ నెం. **ELRUBTF1712310003, ELRUBTF2101040007**

ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా:

1) **రాజ్ కమల్ ఎంటర్ ప్రైజెస్ తరపున యజమాని : గొట్టిపాటి వెంకటేశ్వర రావు, తండ్రి : రంగారావు,** డి.నెం.3-30/2, యస్‌హెచ్ 5, బైపాస్ దగ్గర, పాత టోల్ గేట, చిదిమెళ్ళ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
2) **గొట్టిపాటి వెంకటేశ్వర రావు, తండ్రి :** రంగారావు, డి.నెం.3-30/2, యస్‌హెచ్ 5, బైపాస్ దగ్గర, పాత టోల్ గేట, చిదిమెళ్ళ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
3) గొట్టిపాటి రత్నకుమారి, **భర్త : గొట్టిపాటి వెంకటేశ్వర రావు,** డి.నెం.3-30/2, యస్‌హెచ్ 5, బైపాస్ దగ్గర, పాత టోల్ గేట, చిదిమెళ్ళ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
4) వడ్లపూడి నిర్మల, **భర్త : వి. వెంకటేశ్వరరావు,** డి.నెం.1-139, భోగాపురం, విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్ దగ్గర, భోగాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.
5) **గుత్తికొండ జనార్ధనరావు, తండ్రి :** సాంబశివరావు, డి.నెం.12-7ఎ, కెవిఆర్ కాలనీ, ఎనికేపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా.

స్థిరాస్తి వివరణ : (గొట్టిపాటి రత్నకుమారి మరియు వడ్లపూడి నిర్మల గారికి చెందిన ఆస్తి) :

ఐటమ్ నెం.01 : (దస్తావేజు నెం.**12176/2017** ప్రకారం శ్రీమతి గొట్టిపాటి రత్నకుమారి, భర్త : జి.వెంకటేశ్వర రావుకు చెందిన ఆస్తి) : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు, సబ్ జిల్లా, చోడిమిల్లి గ్రామపంచాయతీ మరియు గ్రామము అకౌంట్స్ ఆర్.యస్.నెం.**179/3ఎ** నందు మొత్తం ఎ.**2.22** సెంట్ల విస్తీర్ణములో బైపాస్ రోడ్డుకు వదలగా మిగిలినది ఎ.**1.26** సెంట్ల విస్తీర్ణము అందులో ఎ.**0.50** సెంట్ల విస్తీర్ణములో పడమరవైపునగల ఎ.**0.22½** సెంట్ల విస్తీర్ణముగల భూమి మరియు బైపాస్ రోడ్డుకు ఎ.**0.03** సెంట్లు వదలగా మిగిలినది ఎ.**0.19½** సెంట్లు లేదా **943.80** చ॥గ॥ల విస్తీర్ణములో తర్పువైపునగల **525.20** చ॥గ॥లు లేదా **439.135** చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** కణితి జనార్ధనరావు యొక్క ఆస్తి -112 అ॥లు, **దక్షిణం:** కొవ్వాలి కాలువ -42.2 అ॥లు,, **పడమర:** గొట్టిపాటి వెంకటేశ్వరరావు యొక్క స్థలము -112 అ॥లు, **ఉత్తరం:** బైపాస్ రోడ్ -42.2 అ॥లు.

ఆస్తి యొక్క రిజర్వు ధర (ఐటమ్ నెం.-1) : రూ.76,89,600/- (అక్షరాల డెబ్బైఆరు లక్షల ఎనభైతొమ్మిది వేల ఆరు వందల రూపాయలు మాత్రము), ధరావత్తు సొమ్ము : రూ.7,68,960/- (అక్షరాల ఏడు లక్షల అరవైఎనిమిది వేల తొమ్మిది వందల అరవై రూపాయములు మాత్రము).

ఐటమ్ నెం.02 : (దస్తావేజు నెం.**902/2013** ప్రకారం శ్రీమతి వడ్లపూడి నిర్మల, భర్త : వి. వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి) : పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు సబ్ జిల్లా, పెదవేగి మండలం, భోగాపురం గ్రామపంచాయతీ మరియు గ్రామము అకౌంట్స్ **ది ఏలూరు కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ డెవలప్ చేసిన లేఅవుట్ నందు ఆర్.యస్.నెం.235/1 తో ప్లాట్ నెం.బి-5కు చెందిన 300 చ॥గ॥లు లేదా 250.84 చ॥మీ॥ల** విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.బి-1 స్థలము -45 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.బి-6 స్థలము -60 అ॥లు,, **పడమర:** రోడ్డు -45 అ॥లు, **ఉత్తరం:** రోడ్డు -60 అ॥లు.

ఆస్తి యొక్క రిజర్వు ధర (ఐటమ్ నెం.-2) : రూ.35,70,000/- (అక్షరాల ముప్పైఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రము), ధరావత్తు సొమ్ము : రూ.3,57,000/- (అక్షరాల మూడు లక్షల యాభైఏడు వేల రూపాయలు మాత్రము).

పూర్వ భారములు, ఏవైనా : ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.యం.డి. మొత్తం	ఇ.యం.డి. చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.యం.డి. చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది	సంప్రదించవలసిన వ్యక్తి
ELRUBTF1712310003, ELRUBTF2101040007	రూ.1,12,59,600/- (అక్షరాల ఒక్క కోటి పన్నెండు లక్షల యాభైతొమ్మిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	రూ.11,25,960/- (అక్షరాల పదకొండు లక్షల ఇరవైఐదు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డి.డి. రూపంలో చెల్లించగలరు.	రూ.25,000/-	15-09-2026	12-09-2026	10-09-2026	అధీకృత అధికారి: కె.వై. విఘ్నేశ్వరరావు, 8074244674

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి **శ్రీ గౌరవ్ సంబూదిరి, మొబైల్‌నెం.9833922941**, మెయిల్ ఐడి: **gaurav.n@samil.in** నందు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా వివరాల కోసం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, శ్రీ కె.వై. విఘ్నేశ్వరావు, ఫోన్: **8074244674** నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. అన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్: (**https://eauctions.Samil.in/home**)ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరములకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

గమనిక: ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీ నాటి పేరు మార్పును అనుసరించి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : ఏలూరు, తేది: **30-08-2026** సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

లోక్‌అదాలత్‌తో కేసుల రాజీ

పోలీసు, ఎక్సైజ్ అధికారులతో సమీక్షిస్తున్న న్యాయమూర్తి ప్రియదర్శిని

భీమడోలు, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌తో దీర్ఘకాలిక కేసులను రాజీ చేసుకోవచ్చని న్యాయమూర్తి ఎస్‌.ప్రియదర్శిని సూచించారు. స్థానిక న్యాయస్థానం ఆవరణలో పోలీసు, ఎక్సైజ్ అధికారులతో శనివారం సమావేశమయ్యారు. సెప్టెంబరు 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులకు లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించాలన్నారు. భీమడోలు, పెదవేగి ఎస్సైలు పి. కృష్ణ, రాజశేఖర్, ఎస్సైలు మదీనా బాషా, సుధీర్, వెంకట కుమార్, ఎక్సైజ్ ఎస్సై శివదార్ తదితరులు పాల్గొన్నారు.

బాలోత్సవాన్ని విజయవంతం చేద్దాం

సావనీర్ చూపుతున్న కమిటీ ప్రతినిధులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరులో నిర్వహించనున్న బాలోత్సవాన్ని విజయవంతం చేద్దామని డీటీవీ నెక్స్‌జెన్ ఎండీ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. స్థానిక సిల్వర్‌జూబ్లీ కళాశాలలో బాలోత్సవ సావనీర్‌ను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్యన్ సంఘం గౌరవ కార్యదర్శి గోపాలకృష్ణయ్య, ఎం.కోటేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆ దారులు.. నరకానికి నకళ్లు

అధ్వాన మార్గాల్లో తరచూ ప్రమాదాలు

నిడమర్రు మండలం బువ్వనపల్లి వద్ద నారాయణపురం- భీమవరం రహదారి గోతులు పడిన దృశ్యమిది. అడుగున్నర లోతు మేర గుంతలుండటంతో.. ఇటీవల రెండు ట్రక్కు, ఆటో చక్రాలు విరిగిపోయాయి. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడి గాయాల పాలవుతున్నారు. బువ్వనపల్లి నుంచి మండల పర్రు శివారు వరకు దారి నిండా గోతులే దర్శనమిస్తున్నాయి.

గణపవరం- పిప్పర రహదారిని రెండేళ్ల కిందట సుమారు రూ.2 కోట్లతో నిర్మించారు. పది రోజులకే రోడ్డు ఛిద్రమైంది. రెండేళ్లపాటు నిర్వహణ పనులు చేయాల్సిన గుత్తేదారు చేతులెత్తేయడంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గణపవరం, నిడమర్రు (గ్రామీణ)- న్యూస్‌టుడే: గణపవరం, నిడమర్రు మండలాల్లోని ప్రధాన రహదారులు భారీ గోతులతో నిండిపోయి.. నరకానికి నకళ్లుగా మారాయి. ప్రధానంగా పిప్పర నుంచి గణపవరం వెళ్లే మార్గంలో ప్రయాణమంటేనే చోదకులు, ప్రయాణికులు హడలిపోతున్నారు. వివిధ పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురం నుంచి భీమవరం వెళ్లే రహదారి మరింత అధ్వానంగా తయారైంది. వీటికి కనీస మరమ్మతులు చేయడంలో అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు.

కోతకు గురవుతున్నా.. మండల కేంద్రం గణపవరం నుంచి కాళ్ల మండలం కలవపూడి వెళ్లే రహదారి మరింత ఎక్కువగా దెబ్బతింది. రెండు వైపులా కోతకు గురై రోజురోజుకూ కుంచించుకుపోతోంది. ఈ మార్గంలో వాహనాలు సాఫీగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. జొన్నాడి శివారున భారీ గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తున్నాయి. ఈ మార్గంలో రోజూ రాకపోకలు సాగిస్తుండటంతో వాహనాలు దెబ్బతింటున్నాయని, తాము నడుం నొప్పి బారిన పడుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారులను బాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 'రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదల కాగానే పనులు చేపడతాం' అని ర.భ.శా. తాడేపల్లిగూడెం సెక్షన్ ఏఈ రవిబాబు తెలిపారు.

చక్రాలు కదలవు.. స్వచ్ఛ రథాలు సాగవు!

నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

చొదిమెళ్ల(ఏలూరు గ్రామీణ), పెదవేగి- న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛతకు పెద్దపీట వేయాలన్న లక్ష్యంతో.. కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలు తీసుకొచ్చింది. ఈ రథాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు తేవడం లేదు. వాహనాలు ఎప్పుడు, ఎక్కడ తిరుగుతున్నాయన్న సమాచారం గ్రామీణులకు తెలియడం లేదు. వాస్తవానికి స్వచ్ఛ రథాలు రోజుకో గ్రామంలో తిప్పాలి. స్థానికుల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు, ఇనుప వస్తువులు, అట్టపెట్టెలు, పుస్తకాలు తదితర సామగ్రి సేకరించాలి. వాటికి నిర్ణయించిన ధర ప్రకారం నిత్యావసర సరుకులివ్వాలి. కానీ, వాహనంలో షాంపూ, బింగో ప్యాకెట్లు, చాక్లెట్లు మినహా.. ఇతరత్రా సరుకులు ఉండటం లేదు.

ఏలూరు గ్రామీణ మండలం చాటపర్రు పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో ఉంచిన స్వచ్ఛ రథమిది. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వాహనం రోజూ రెండు గ్రామాల్లో తిరగాల్సి ఉండగా.. పెదవేగి మండల కార్యాలయ ప్రాంగణంలో నిలిపి ఉంచుతున్నారు.

రోజుకు 300 కిలోల చొప్పున..

షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఒకట్రెండు గ్రామాల్లో స్వచ్ఛ రథాలు తిరిగేలా ప్రణాళిక రూపొందించారు. ఒక్కో వాహనం ద్వారా రోజుకు 300 కిలోల వ్యర్థాలు సేకరించాలని లక్ష్యం నిర్దేశించారు. చాలా చోట్ల 50 కిలోలు కూడా సేకరించని పరిస్థితి. తమ గ్రామాలకు వాహనాలు రావడం లేదని క్షేత్రస్థాయిలో ప్రజలు చెబుతున్నారు. 'స్వచ్ఛ రథానికి జియోట్యాగ్ చేశాం. దీని ద్వారా పర్యవేక్షిస్తున్నాం' అని ఏలూరు గ్రామీణ ఎంపీడీవో జనార్దన్ తెలిపారు.

నియోజకవర్గ వివరాలిలా..

మండలం	పంచాయతీలు
ఏలూరు గ్రామీణ	15
దెందులూరు	17
పెదపాడు	23
పెదవేగి	30

మండలాల్లో ఇదీ పరిస్థితి..

పెదవేగి మండలం రాయన్నపాలెం, కూచింపూడి, వంగూరు, లక్ష్మీపురం, పెదవేగి, వేగివాడ, ముండూరు, కవ్వగుంట తదితర గ్రామాలకు స్వచ్ఛ రథం రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఏలూరు గ్రామీణ మండలం కోమటిలంక కైకలూరు సమీప కొల్లేరు లోపల ఉంటుంది. గ్రామానికెళ్లేందుకు సరైన రహదారి లేదు. ఇక్కడికి స్వచ్ఛ రథం వెళ్లిన దాఖలాల్లేవు. దెందులూరు, పెదపాడు మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం: బడేటి

యువతులతో మాట్లాడుతున్న బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక కేపీడీటీ ఉన్నత పాఠశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యాన శనివారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు సర్కారు ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. ఉద్యోగ మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తెదేపా నాయకులు పార్థసారథి, శివప్రసాద్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

బస్సులు, రైళ్ల నిలుపుదలకు వినతి

అర్జీని పరిశీలిస్తున్న మంత్రి దుర్గేశ్ చిత్రంలో ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు, న్యూస్‌టుడే: మండల కేంద్రం భీమడోలులో ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఆర్టీసీ బస్సుల నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు శనివారం భీమడోలుకు వచ్చిన మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజును పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చిన తిరుమలగా ఖ్యాతి గడించిన ద్వారకాతిరుమలకు ప్రవేశ ద్వారంగా భీమడోలు ఉందని.. ఇక్కడ పలు రైళ్లు, బస్సులు ఆగకపోవడంతో యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనంతరం మంత్రికి వినతిపత్రం అందజేశారు.

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం: చింతమనేని

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న ప్రభాకర్

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. కొప్పాకకు చెందిన తెదేపా కార్యకర్త కట్టా హరికృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. స్థానిక విడిది కార్యాలయంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్మును శనివారం అందజేశారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. తెదేపాకు కార్యకర్తలే ప్రాణవాయువు అన్నారు. పార్టీ జెండాను భుజాన మోసి కష్టకాలంలో పార్టీ గెలుపునకు శ్రమించిన శ్రేణుల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నట్లు చెప్పారు. పార్టీ మండలాధ్యక్షుడు అనిల్, క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంకట నారాయణ, నాయకులున్నారు.

అధినేత చేతుల్లోనే అభ్యర్థుల ఎంపిక

మాట్లాడుతున్న అప్పలనాయుడు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికలకు జనసేన తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా అధినేత పవన్ కల్యాణ్ చేతుల్లోనే ఉంటుందని ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్లస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జులు, నాయకులు, వీర మహిళలతో శనివారం సమావేశమయ్యారు. నగరపాలక సంస్థ ఎన్నికలకు పార్టీ శ్రేణుల సన్నద్ధత, డివిజన్ల వారీగా పరిస్థితులు, అభ్యర్థుల ఎంపిక తదితరాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి పొత్తులో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే, ఏఎంసీ, ఇడా ఛైర్మన్ తదితర పదవులు తెదేపాకు వెళ్లాయని, నగర మేయర్ పీఠాన్ని జనసేనకు కేటాయించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలకు సీట్ల ప్రాతినిధ్యం మరింత పెరుగుతుందని.. ప్రజాదరణ పొందిన నాయకులకు అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. నాయకులు నారా శేషు, శివరామకృష్ణ ప్రసాద్, కావూరి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

'కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోండి'

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: శాంతినగర్‌లో అనుమతుల్లేకుండా తరగతులు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ఐవో కార్యాలయ అధికారులకు సంఘ నాయకులతో కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. నాని మాట్లాడుతూ.. ఇంటర్ విద్యామండలి నుంచి అనుమతి పొందకుండా ఓ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించడం తగదన్నారు. దీనిపై విచారించి యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని కోరారు. సంఘ నాయకులు మహేశ్, చరణ్, సాయి వెంకట్ తదితరులున్నారు.

క్రీడల్లో రాణింపుతో ఉజ్వల భవిష్యత్తు: గన్ని

విద్యార్థికి ప్రశంసాపత్రం ఇస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని.. అప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తెలుగు భాషా, క్రీడా దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు దాతలు రూ.25 వేలతో సమకూర్చిన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించి సత్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి, ప్రధానోపాధ్యాయిని పద్మజ, పీడీ టి.శ్వేత, నీటి సంఘాధ్యక్షుడు కుక్కల ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? శాంతినగర్ 13వ రోడ్డు చివరలో తాగునీటి పైపులైన్ పగిలింది. జలాలు లీకవుతుండటంతో కుళాయిల్లో నీరు రావడం లేదు. **- చంద్రరావు, స్థానికుడు**

✔ మరమ్మతులు చేయిస్తాం. **- భానుప్రతాప్, నగర కమిషనర్**

పెదపాడు, న్యూస్‌టుడే: ? పెదపాడు నుంచి గండిచెరువు గట్టు మీదుగా నాయుడుగూడెం వెళ్లే ర.భ.శా. రహదారి మలుపు వద్ద చెత్తాచెదారం పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- చోడే శ్రీనివాస్, చోదకుడు, నాయుడుగూడెం**

✔ రోడ్డు పక్కనున్న వ్యర్థాలు తొలగింపజేస్తాం. మరోమారు పడేయకుండా చూస్తాం. **- భవాని, పంచాయతీ కార్యదర్శి, పెదపాడు**

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ?గుణపర్రు ఏసీ ప్రాంతంలో డ్రెయిన్ పూడిపోయింది. నీరు ముందుకెళ్లడం లేదు. దాంతో భరించలేని దుర్గంధం వస్తోంది. **- వాసు, గ్రామస్థుడు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- నాగరాజు, పంచాయతీ కార్యదర్శి**

? బువ్వనపల్లి నుంచి ఎనికేపల్లి వెళ్లే దారిపై మట్టి మేట వేసింది. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడుతుండటంతో చోదకులు గాయాల పాలవుతున్నారు. **- వీర నాయుడు, వాహనదారుడు**

✔ రోడ్డుపై మట్టి మేటలు తొలగిస్తాం. **- స్వామి, ఉప ఎంపీడీవో**

భీమడోలు, న్యూస్‌టుడే: ? భీమడోలు ప్రధాన రహదారి, ఉన్నత పాఠశాల రోడ్డు వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయి. గణపతి కూడలి నుంచి కోమటిగుంట రోడ్డు ఇరుకుగా ఉండటంతో.. తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. **- సత్యనారాయణ, స్థానికుడు**

✔ అధికారులతో సర్వే చేయిస్తాం. ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- ఎస్.కె.మదీనా బాషా, ఎస్సై**

పెదవేగి, న్యూస్‌టుడే: ? వేగివాడ ప్రధాన రహదారి అంచుల్లో ఇసుక పేరుకుపోయింది. ఎదురొచ్చే వాహనాలకు దారిచ్చే క్రమంలో చోదకులు అదుపు తప్పి పడిపోతున్నారు. **- రంగారావు, చోదకుడు**

✔ రోడ్డుపై ఇసుక తొలగిస్తాం. **- శ్రీకర్ ర.భ.శా. డీఈ, ఏలూరు**

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? శనివారపుపేట కాజ్‌వే వద్ద తమ్మిలేరులో చెత్త పడేస్తున్నారు. అవి కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. వాటిని వేయకుండా చర్యలు తీసుకోవాలి. **- పుల్లారావు**

✔ వ్యర్థాలు పడేసే వారిపై చర్యలు తీసుకుంటాం. అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. **- శ్రీనివాస్, అదనపు కమిషనర్**

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం: కలెక్టర్

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించి మాట్లాడారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో పరిశ్రమల స్థాపనకు ఇన్‌వెస్‌మెంట్ మీట్ ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ రోడ్లు, విద్యుత్తు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లాలో ఆహార శుద్ధి యూనిట్లు 192 స్థాపించాల్సి ఉండగా.. 79 ఏర్పాటు చేశారన్నారు. గత నెల రోజుల్లో పరిశ్రమల స్థాపనకు 53 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోగా.. ఏకగవాక్ష విధానం ద్వారా 37 దరఖాస్తులకు అనుమతులిచ్చినట్లు పేర్కొన్నారు. ఏలూరులో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించినా, నేటికీ అమలు చేయకపోవడంపై మెప్మా పీడీ రాజబాబుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' పేరిట మేళా నిర్వహించాలని సూచించగా, ఇప్పటికీ ఏర్పాటు చేయని డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం వెంకటరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు కె.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

★ జాతీయ వెదురు మిషన్ ద్వారా జిల్లాలో వెదురు సాగు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జాతీయ వెదురు మిషన్ కింద చేపట్టాల్సిన పనులపై శనివారం సమావేశమై పలు సూచనలు చేశారు. జిల్లా అటవీ శాఖాధికారి సందీప్‌రెడ్డి, ఐటీడీఏ పీవో రాములు తదితరులు పాల్గొన్నారు.

★ స్థానిక కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదామును కలెక్టర్ వెట్రిసెల్వి శనివారం తనిఖీ చేశారు. సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె వెంట డీఆర్వో ఎం.శ్రీదేవి తదితరులున్నారు.

మారింది ఆట.. సాగింది పతకాల వేట!

క్రీడాకారుల్ని మెరికల్లా తీర్చిదిద్దుతున్న పీడీ

పవరుపేట(ఏలూరు నగరం), న్యూస్‌టుడే

ఆయన పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రతిభావంతుల్ని మెరికల్లా తయారు చేస్తూ.. పతకాల పంట పండిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ.. వందల మంది బాలికలను రాష్ట్ర, జాతీయ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దారు. వారిలో కొందరు క్రీడా కోటాలో పోలీసు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, వ్యాయామోపాధ్యాయులుగా రాణిస్తున్నారు. ఏలూరుకు చెందిన వ్యాయామోపాధ్యాయుడు కొండవీటి మురళీకృష్ణపై కథనం.

ఫుట్‌బాల్‌తో మొదలై..

ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ కళాశాల మైదానం ఒకప్పుడు క్రీడా శిక్షణతో కళకళలాడేది. అక్కడ నిర్వహించే పోటీలను తిలకిస్తూ.. మురళీకృష్ణ పెరిగారు. బీ.కాం., ఎం.పీఈడీ పూర్తి చేశారు. మొదట ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా మైదానంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బాస్కెట్‌బాల్ సీనియర్ క్రీడాకారుడు పినిశెట్టి నారాయణరావు ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్ వైపు కదిలారు. శిక్షకుడు నల్లజర్ల రామకృష్ణ వద్ద శిక్షణ పొంది, అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించారు.

క్రీడాకారిణులకు సూచనలిస్తున్న మురళీకృష్ణ

మూడు దశాబ్దాల దీక్ష..

1990లో ఏలూరు అమీనాపేట ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామోపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించాను. నగరంలోని దాదాపు అన్ని పాఠశాలల్లోనూ పీడీగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఎనిమిదేళ్లుగా కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ కోశాధికారిగా వ్యవహరిస్తూ.. క్రీడాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారు.

జీవితంలో నిజమైన సంతృప్తి..

'బోధన అన్నది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే సాధనం. నా గురువుల నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ, నిబద్ధతలను ఈతరం పిల్లలకు నేర్పిస్తున్నా. నా వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో మెరిశారు. క్రీడా కోటాలో పలు శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అదే నా జీవితానికి నిజమైన తృప్తినిస్తోంది' అని మురళీకృష్ణ తెలిపారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక వైఎంహెచ్ఏ హాలులో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి సంస్థ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు తెలుగు తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సంస్థ గౌరవాధ్యక్ష, కార్యదర్శులు యర్రా సోమలింగేశ్వరరావు, కె.వి. సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

కోకో సాగును విస్తరిద్దాం

విజయరాయి(పెదవేగి), న్యూస్‌టుడే: జిల్లాలో కోకో సాగును విస్తరించాలని వైఎస్ఆర్‌హెచ్‌యూ పరిశోధనా విభాగం డైరెక్టర్ ఎస్.సూర్యకుమారి సూచించారు. విజయరాయిలో డీసీసీడీ ఆధ్వర్యాన శనివారం కోకో దినోత్సవం నిర్వహించారు. గుంటూరుకు చెందిన ఏడీఆర్ సుశీల, ఏలూరు డీహెచ్‌వోకే షాజానాయక్, ఏపీ ఎంఐపీ పీడీ ఎస్ రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సూర్యకుమారి మాట్లాడుతూ.. కోకో సాగులో తెగులు, రాయితీలు, పథకాలపై అవగాహన కల్పించారు.

రక్తదాన శిబిరానికి స్పందన

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక వేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. తలసీమియా బాధితుల సౌకర్యార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

డీఏ బకాయిలు చెల్లించాలని ప్రదర్శన

సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గణపవరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సంఘ పిలుపు మేరకు గణపవరంలో శనివారం ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టారు. తొలుత ప్రాథమిక పాఠశాల-1 నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని, అపరిష్కృత ఐఆర్, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు

వ్యాపారులతో మాట్లాడుతున్న రామకృష్ణ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: వ్యాపారులు రోడ్డు అంచులు ఆక్రమించి కార్యకలాపాలు సాగించి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దని సీఐ రామకృష్ణ హెచ్చరించారు. ఒకటో పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం రాత్రి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. మెయిన్ బజార్, బిర్లా భవన్ కూడలి, కూరగాయలు, పూల మార్కెట్లు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. దుకాణాల ముందు ఆక్రమణలు తొలగింపజేశారు. వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఆటంకం లేకుండా వ్యాపారాలు సాగించాలని సూచించారు. ఎస్సైలు సుధాకర్, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సర్‌లో బీఎల్వోలకు సహకరించండి: ఆర్డీవో

నాయకులకు సూచనలిస్తున్న లక్ష్మీప్రసన్న

నారాయణపురం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో భాగంగా చనిపోయిన వారి పేర్లు తొలగించడంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు బీఎల్వోలకు సహకరించాలని ఏలూరు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న సూచించారు. ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఆమె సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6,184 మందికి పైగా ఓటర్లు చనిపోయినట్లు గుర్తించామన్నారు. వారి పేర్లను జాబితా నుంచి తొలగించామని చెప్పారు. ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 30లోపు రాతపూర్వకంగా అందజేయాలని ఆమె కోరారు. తహసీల్దారు సన్యాసిరావు, ఎన్నికల డీటీ సంధ్యారాణి, నాయకులు బాలానందం, బాబ్జి, శోభారాణి, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, శివ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

జననం 20-08-1939 (శనివారం)

మరణం 26-08-2026 (బుధవారం)

శ్రీ నందిగం రామ మోహన రావు గారు

వేంపాడు గ్రా॥ పెదపాడు మండలం, ఏలూరు జిల్లా.

మీ మరణం మాకు తీరని లోటు.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము...

కుటుంబ సభ్యులు మరియు బంధువులు

నందిగం వెంకట రమణ - 94413 17816, 94949 95000

కడుపునొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

రాయన్నపాలెం(పెదవేగి), న్యూస్‌టుడే: కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. రాయన్నపాలెం పెద్ద గొల్లగూడేనికి చెందిన వానపల్లి సూర్య(23) ఇంటర్ వరకు చదివి, గ్రామంలో కూలి పనులు చేస్తుంటారు. ఇటీవల తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో నొప్పి తీవ్రం కావడంతో.. ఇంట్లోని పడక గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నారు. ఎంతకీ తలుపు తీయకపోవడంతో తల్లి వానపల్లి అర్చమ్మ కిటికీలో నుంచి చూడగా.. పంకాకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించారు. అతడిని హుటాహుటిన ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిగోపాల్ తెలిపారు.

పాము కాటుతో కౌలు రైతు మృతి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పాము కాటుకు గురై కౌలు రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం మేరకు.. గోపరాజపాడుకు చెందిన గండికోట ఏసురత్నం(33) రెండేళ్లుగా అక్కుపల్లిగోకవరానికి చెందిన రైతు పొలాన్ని కౌలుకు సాగు చేస్తున్నారు. శనివారం ఉదయం పొలానికి వెళ్లారు. 10 గంటల సమయంలో గ్రామానికే చెందిన అంజి ప్రసాద్‌కు ఫోన్ చేసి తనను పాము కరిచిందని సమాచారం ఇచ్చారు. చుట్టుపక్కల రైతులు ఏసురత్నాన్ని 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రైలు నుంచి జారిపడి.. ఏలూరు నేరవార్తలు: రైలు నుంచి పడి ఓ యువకుడు మృతి చెందారు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. విజయనగరం జిల్లాకు చెందిన వాసాది స్వామి(26) విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లడానికి రైలు ఎక్కారు. మార్గం మధ్యలోని తేలప్రోలు సమీపంలో రైలు నుంచి జారి పడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహం వద్ద లభించిన బ్యాగు ఆధారంగా పేరు, వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చట్టభద్రత కల్పించాలని ఆందోళన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చేతివృత్తిదారుల సంక్షేమానికి ఉప ప్రణాళిక ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని ఆ సమాఖ్య జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య, కో-కన్వీనర్ పొట్టేలు పెంటయ్య డిమాండ్ చేశారు. చాటపర్రులోని గ్రామీణ మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. చేతివృత్తిదారుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. 30 రకాల చేతి వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం తహసీల్దార్ విజయకుమార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ నేత వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

రాగి తీగల చోరీపై కేసు

పెదవేగి: భోగాపురం వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను ఈ నెల 25 రాత్రి దుండగులు పగలగొట్టారు. రాగి తీగలు దొంగలించుకెళ్లారు. జానంపేట విద్యుత్తు ఏఈ నరేంద్రబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ డా॥ వేములపల్లి శ్రీనివాసరావు - రాధ Ph.D.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), O/D APCRDA రాయపూడి.

Ph: 6303277582, 9848284668

తల్లిదండ్రులు: శ్రీమతి లక్ష్మీ తులశమ్మ - Late. దశరథ రామయ్య

అత్త గార్లు: కట్నేని సూర్యతులశమ్మ, పిన్నమనేని సీతామహలక్ష్మి (పెదపాడు)

తోడల్లుళ్ళు: కొండిపాటి కృష్ణకిషోర్ - మాధవి, చి॥ రేవంత్‌కృష్ణ (Hyd)

వడ్లమూడి రవికిరణ్ - సావిత్రి, డా॥ రోహన్‌కృష్ణ, సుహాస్‌కృష్ణ (USA)

అల్లుళ్ళు - కుమార్తెలు: దాపర్తి మానవేంద్రనాథ్ - కీర్తన (Dallas)

చి॥ మేధ, చి॥ క్షీరజ

డా॥ చావా వెంకటసుమంత్ - డా॥ అర్చన, చి॥ సియారా (Hyd)

సోదరుడు - వదిన : వి. గంగాధరరావు - శ్రీమతి లక్ష్మి

సోదరిలు: గూడపాటి జమున, మండవ నిర్మల (వైజాగ్)

(c) eenadu

చింతలపూడి

•చింతలపూడి • పోలవరం

దోమల నివారణకు చర్యలు

స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

టి.నరసాపురం, న్యూస్‌టుడే: విష జ్వరాలు విజృంభించకుండా దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలని చింతలపూడి సబ్‌యూనిట్ మలేరియా నివారణ అధికారి ఎన్.ఎ.ప్రసాద్ కోరారు. అల్లంచర్లరాజుపాలెంలో శనివారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో ఇంటింటి సర్వే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల వద్ద నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దర్శన క్యూకాంప్లెక్స్‌లో ఇలా..

శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకున్నారు. దీంతో ఉదయం నుంచి ఆలయ పరిసరాలతోపాటు శ్రీవారి దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, కేశఖండనశాల, అన్నదానం క్యూలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీవారి దర్శన క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. క్యూకాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులకు దేవస్థానం దద్దోజనం అందజేసింది. దాతల సాయంతో క్యూలలో చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం ఘంటావారి వీధిలో పారిశుద్ధ్య పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. వీధిలో చెత్త, పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. **-ముత్యాలరావు, ఘంటావారివీధి**

✔ఘంటావారివీధిలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచి సమస్య పరిష్కరిస్తాం. **-రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? రేచర్ల నుంచి యర్రగుంటపల్లి రహదారిని ఇటీవల నిర్మించారు. అప్పుడే కొన్ని చోట్ల గోతులు పడ్డాయి. మరమ్మతులు చేపట్టాలి. **-సునీల్, యర్రగుంటపల్లి**

✔గోతులకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపడతాం. **-శ్రీకర్, ఆర్ అండ్ బీ డీఈ**

? మారుతీనగర్‌లో లోవోల్టేజీతో ఫ్యాన్లు కాలిపోతున్నాయి. సమస్యను పరిష్కరించాలి. **-అమీర్, మారుతీనగర్**

✔సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **-వెంకయ్య, విద్యుత్తు ఏఈ**

15వ ఆర్థిక సంఘం పనులకు గ్రహణం

టెండర్లు పూర్తయినా ప్రారంభంకాని నిర్మాణాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో పదిహేనో ఆర్థిక సంఘం నిధులతో చేపట్టాల్సిన పనుల్లో మందగమనం చోటు చేసుకుంటోంది. టెండర్లు పిలిచి నెలలు గడుస్తున్నా అవి నిర్మాణానికి నోచుకోవడం లేదు. పట్టణంలో సుమారు రూ.1.50 కోట్లకు సంబంధించి 16 పనులకు టెండర్లు వేశారు. వీటిలో ఒకటి అరా తప్పా మిగిలిన పనులన్నీ మొదలు కాలేదు. మరో పురపాలక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ వస్తే ప్రారంభం కాని పనులకు ఆటంకం ఏర్పడవచ్చు. పైగా ఈ నిధుల గడువు మార్చితో ముగుస్తుంది. ప్రస్తుతం పిలిచిన టెండర్ల ద్వారా పనులు జరగక ఏ మాత్రం ఆలస్యమైనా మళ్లీ టెండర్లు పిలిచి పనులు జరిగే నాటికి కాలాతీతం కావచ్చని పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు. వీటిలో అధిక భాగం గుత్తేదారులకు వర్క్ ఆర్డర్ల జారీలోనే జాప్యమవుతోందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

చాలా ఏళ్లుగా... బస్ స్టాండ్ ఎదురుగా 10వ వార్డు పరిధిలోని ఈ రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించారు. పట్టణంలో ఎగువన కురిసిన వర్షం నీరు ఈ డ్రెయిన్ గుండా దిగువన ఉన్న కీసర చెరువులోనికి వెళ్తుంది. ఇది పలు చోట్ల పాడైంది. మరి కొన్ని చోట్ల ఇరుకుగా ఉంది. కొత్తగా డ్రెయిన్ కడితే మురుగు నీటి సమస్యతోపాటు మునక సమస్య తొలగుతుంది.

రోడ్డు, డ్రెయిన్ పనులు జరగాల్సిన పదో వార్డులోని అంబికా రోడ్డు

మరి కొన్ని...

సీసీ డ్రెయిన్‌లతోపాటు రహదారులు, పైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండో వార్డులోని విరోధులవారి వీధిలో 110 మీటర్ల మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించారు. ఈ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కోడూరి మెడోస్ లేఅవుట్ నుంచి పద్మా థియేటర్ వరకు 25వ వార్డులో పైప్‌లైన్ పనులకు రూ.10 లక్షలు మంజూరయ్యాయి. జేపీ కూడలిలోని ప్రధాన డ్రెయిన్ రూ.15 లక్షలతో నిర్మించాల్సి ఉంది. దీనికోసం 22, 23 వార్డుల ప్రజలు పదేళ్లుగా ఎదురు చూస్తున్నారు. 3వార్డు ఎస్సీ కాలనీ, జగ్జీవన్‌నగర్, అట్టల ఫ్యాక్టరీ, ఇందిరానగర్ కాలనీ, రాజులకాలనీ, శ్యాలిపేట, 27వ వార్డులో సుమారు రూ.30 లక్షలతో పైప్‌లైన్ పనులు జరగాల్సి ఉంది. ఇవన్నీ పట్టాలెక్కేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పారిజాతగిరిలో శ్రీవారికి పూజలు

ధ్వజస్తంభం వద్ద పూజలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పారిజాతగిరిలో శనివారం శ్రీవారికి విశేష పూజలు జరిగాయి. భక్తులు వేల సంఖ్యలో స్వామిని దర్శించారు. దేవాలయం కొండ చుట్టూ వేలాది మంది భక్తులు ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించారు. ప్రధాన అర్చకుడు నల్లూరు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు అర్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. మైసన్నగూడెం గ్రామానికి చెందిన ప్రగడ సత్యనారాయణ, సీతామహాలక్ష్మి వితరణతో భక్తులకు అన్నదానం చేశారు. పూజా టిక్కెట్లు, విరాళాల ద్వారా రూ.1.70 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో మానికల రాంబాబు తెలిపారు. దేవస్థానం ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండినవారికి పరిహారం ఇవ్వండి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: కట్ ఆఫ్ డేట్‌తో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువతకు పోలవరం పరిహారం చెల్లించాలని గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంధం ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జీఎస్పీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటవినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువుల అందజేత

పోలవరం, న్యూస్‌టుడే: క్రీడా దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఎల్ఎన్డీపేట గ్రామంలోని ఉన్నతపాఠశాల విద్యార్థులకు తెదేపా నాయకుడు జి.రాంబాబు వాలీబాల్ కిట్‌లు, క్యారం బోర్డులు, చెస్ బోర్డులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు ఐ.సత్యనారాయణ, వెంకటేష్, నరసింహమూర్తి, శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.1.01 లక్షల విరాళం సమకూరింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకి చెందిన జె.తరుణ్ రామచంద్రరాజు ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో నటరాజారావు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి: ఎమ్మెల్యే

ట్రైసైకిళ్లను అందజేస్తున్న రోషన్ కుమార్, కూటమి నాయకులు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సాధించలేని లక్ష్యం అంటూ ఉండదని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 మంది లబ్ధిదారులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

● నగర పంచాయతీలోని వేగిలింగేశ్వర చెరువును పబ్లిక్ హెల్త్ ఈఈ ఫణిభూషణ్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు సుందరీకరణలో భాగంగా చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ప్రధాన రహదారిపై ఉన్న రాజకీయ, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను చెరువుపై దిమ్మెలు నిర్మించి అక్కడకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట కమిషనర్ రాంబాబు ఉన్నారు.

ఇంటింటి ప్రచారం 65 శాతం పూర్తి

కార్యకర్తలతో ట్రైకార్ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసులు

పోలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందని ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం.శ్రీనివాసులు అన్నారు. పోలవరంలోని తెదేపా కార్యాలయంలో శనివారం మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఇంటింటి ప్రచారం 65 శాతం మాత్రమే జరిగిందని, నూటికి నూరుశాతం పూర్తిచేయాలన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం.వెంకటరమణ, డి.నాగేశ్వరరావు, పి.ప్రసాద్, ఏ.రాజా కె.దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామమూర్తి సేవలు ప్రశంసనీయం

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కామవరపుకోట, న్యూస్‌టుడే: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని పలు విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలు ఎనలేనివని తెలుగు అధ్యాపకుడు జి.శ్రీనివాసరావు అన్నారు. కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమ్మను ఎలా గౌరవిస్తామో, తెలుగు భాషను అదేవిధంగా గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.

పోలవరం: తెలుగు భాషకు పట్టంకట్టిన గిడుగు రామమూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో ఎల్.సత్యనారాయణ అన్నారు. పోలవరం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గిడుగు.రామమూర్తి, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కొర్సా సుబ్బలక్ష్మి అధ్యక్షతన గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్‌ల చిత్రపటాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తెలుగు, క్రీడలు పదాల ఆకారంలో కూర్చొన్నారు. బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ మణేంద్రరావు, అధ్యాపకులు గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్‌ల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెంలోని ఓ పాఠశాలలో అష్టదిగ్గజాలు, తెలుగుతల్లి, సంప్రదాయ వేషధారణల్లో విద్యార్థులు

బుట్టాయగూడెంలో విన్యాసం

తెలుగు భాష గొప్పతనాన్ని చిత్రాలలో చూపుతున్న బాలికలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడాదినోత్సవం నిర్వహించారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అ.ర.సం రాష్ట్ర కార్యదర్శి బి.ఎన్.సాగర్ అన్నారు. మక్కినవారిగూడెం, టి.నరసాపురం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి శాఖా గ్రంథాలయంలో రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భవనాలు శిథిలం.. సమస్యలు పదిలం!

జగన్నాథపురంలో మూతబడిన పాఠశాల

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలు విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారాయి. జగన్నాథపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల, తెల్లపల్లి, ఎర్రబోరు, వేలేరుపాడు ప్రభుత్వ ఉన్న పాఠశాల, చాగరపల్లి గ్రామాల్లోని సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఆయా భవనాల్లో తరగతులు నిర్వహించనప్పటికీ గోడలు బీటలు వారడంతో పాటు శ్లాబు నుంచి పెచ్చులూడి కింద పడుతుండటంతో అటువైపునకు వెళ్లాలంటేనే చిన్నారులు భయపడుతున్నారు దీనిపై ఎంపీడీవో ఎం.శ్రీహరి మాట్లాడుతూ.. ఉన్నతాధికారులకు నివేదించి వెంటనే కూల్చి వేయిస్తామని తెలిపారు.

అప్పగించారు.. ఊరుకున్నారు

నిరుపయోగంగా అదనపు వార్డులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలోని ఆసుపత్రులకు అదనపు సదుపాయాల కోసం నిర్మించిన వార్డులు.. అవసరమైన సామగ్రి సరఫరా కాక నిరుపయోగంగా ఉన్నాయి. ఎమర్జెన్సీ కొవిడ్ రెస్పాన్స్ ప్రోగ్రాం కింద నాలుగేళ్ల కింద కేఆర్‌పురం, నందాపురం, దొరమామిడి, అంతర్వేదిగూడెం, జీలుగుమిల్లి రాచన్నగూడెం, కామయ్యపాలెం పీహెచ్‌సీల్లో వార్డుల నిర్మాణానికి రూ.19.66 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. కేఆర్‌పురం ఐటీడీఏలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో పనులు చేపట్టారు. బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి మహిళలు, పురుషులకు విడివిడిగా రెండు వార్డులు మంజూరు చేశారు. అప్పట్లో నిధుల కొరత కారణంగా పనులు ముందుకు సాగలేదు.

బుట్టాయగూడెం ఆసుపత్రి మొదటి అంతస్తుపై నిర్మించిన వార్డు

ఆరు నెలలు కావస్తున్నా..

కూటమి ప్రభుత్వం వచ్చాక బుట్టాయగూడెం, దొరమామిడి, అంతర్వేదిగూడెం, కేఆర్‌పురం ఆసుపత్రుల్లో పనులు పూర్తి చేశారు. ఈ భవనాలను ఆసుపత్రుల వైద్యాధికారులకు అప్పగించి ఆరు నెలలు కావస్తున్నా ఇంతవరకు వినియోగంలోకి రాలేదు. వార్డుల నిర్వహణకు అవసరమైన మంచాలు, ఫ్యాన్లు, అవసరమైన ఇతర పరికరాలు ఇంతవరకూ సరఫరా కాలేదు. కేఆర్‌పురంలో మాత్రం అప్పగించి దాదాపు ఏడాది అవుతోంది. నవభారత్ సంస్థ సమకూర్చిన మంచాలను మాత్రం వేశారు. ఇతర సామగ్రి లేక ఈ వార్డును సమావేశాలకు వినియోగిస్తున్నారు. వీటిని సరఫరా చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని వైద్యశాఖ అధికారులు తెలిపారు.

● నందాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంపై మొదటి అంతస్తుగా చేపట్టిన వార్డు నిర్మాణం నేటికీ పూర్తయ్యేందుకు నోచుకోలేదు. శ్లాబ్, గోడలు పూర్తయ్యాయి. గదుల్లో గచ్చు, తలుపులు అమర్చే పనులు కాలేదు.

మూడు నెలల్లో ఒక్కటే ప్రసవం

యర్రగుంటపల్లి పీహెచ్‌సీలో ఖాళీగా బెడ్లు

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం మొత్తుకుంటున్నా వైద్యసిబ్బంది పెడచెవిన పెడుతున్నారు. యర్రగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలల కాలంలో కేవలం ఒక్క ప్రసవం మాత్రమే చేసి చేతులు దులుపుకొన్నారు. ఇక్కడ అన్ని వసతులు ఉన్నా ప్రసవాల సంఖ్య పెంచడంపై వైద్యసిబ్బంది దృష్టి పెట్టడం లేదు. దీంతో గర్భిణులు ఎక్కువగా చింతలపూడిలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ప్రసవం చేయించుకుంటున్నారు. వాటిలో ఎక్కువగా సిజేరియన్‌లకే ప్రాధాన్యం ఇస్తూ కాసులు దండుకుంటున్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆటో బోల్తా.. ఆరుగురు కూలీలకు గాయాలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: నర్సరీలో పనులు చేసేందుకు వేగవరం నుంచి జంగారెడ్డిగూడెం పట్టణానికి కూలీలను తీసుకొస్తున్న ఆటో ద్విచక్ర వాహనదారుడు అడ్డు రావడంతో తల్లాడ-దేవరపల్లి బైపాస్‌లోని పారిజాతగిరి కూడలిలో బోల్తా కొట్టింది. శనివారం ఉదయం జరిగిన ఈ ఘటనలో కొంత దూరం ఆటో ఈడ్చుకెళ్లింది. అందులో ఉన్న ఆరుగురు కూలీలకు గాయాలయ్యాయి. వీరిలో ములపర్తి దుర్గకు తీవ్ర గాయాలు కాగా.. భాగ్యలక్ష్మి, బచ్చుల సత్యవేణి, పసుపులేటి విజయ, కోలా పద్మ, ఇందుకూరి రాంబాబుకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దుర్గను పట్టణానికి చెందిన ఎముకల వైద్యుడు పోశేశ్వరరావు పరిశీలించి చికిత్స చేశారు. సూపరింటెండెంట్ వజ్రకిరణ్, ఆర్ఎంవో రాంబాబు వీరిని పరిశీలించారు. డ్రైవర్ మోహన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయని బాధితులు తెలిపారు.

మహిళను పరిశీలిస్తున్న వైద్యుడు పోశేశ్వరరావు

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: అతిగా మద్యం తాగి ఇంటికొచ్చి భార్యను వేధిస్తున్న ఓ వ్యక్తిపై జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఎస్సై వి.క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చెందిన నరెడ్ల నాగేంద్ర మండలంలోని తాటిరామన్నగూడేనికి చెందిన పద్మను ఎనిమిదేళ్ల కిందట ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వ్యసనాలకు బానిసైన నాగేంద్ర కొన్ని రోజులుగా అతిగా మద్యం తాగి భార్యను మానసికంగా, శారీరకంగా వేధించడంతో పాటు అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఇద్దరి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ శనివారం తెలిపారు. చింతలపూడి, ప్రగడవరానికి చెందిన ఇద్దరు పాత ముద్దాయిలను అరెస్టు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. లింగపాలెం మండలంలో మద్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేశామని తెలిపారు.

జాబితాలోని వ్యత్యాసాలను పరిశీలించండి: ఆర్డీవో

కొయ్యలగూడెం: సమావేశంలో పాల్గొన్న రమణ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సర్-2026 ముసాయిదా ఓటరు జాబితాలో నమోదై మరణించిన, డూప్లికేట్, వలస తదితర వ్యత్యాసాలను పరిశీలించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.రమణ బీఎల్ఏలకు సూచించారు. కొయ్యలగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలకు నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఆర్డీవో మాట్లాడుతూ జాబితాలోని అభ్యంతరాలు, సవరణలు, అనర్హమైన నమోదు వివరాలను బీఎల్ఏలు నిబంధనల ప్రకారం సమర్పించాలని వివరించారు. తహసీల్దారు ఎస్.నాగరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సర్ కార్యక్రమానికి సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను సరిచూసుకొని ఈ నెల 30వ తేదీలోపు అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తహసీల్దారు స్లీవజోజి తెలిపారు. ముసాయిదా జాబితాలు సచివాలయాలు, బూత్‌ల వద్ద అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పురపాలక కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. కమిషనర్ కె.వి.రమణ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలో తప్పొప్పులు వెంటనే సరి చేయించుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు మృతి చెందినవారి ఓట్లు తొలగించేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో తెదేపా, వైకాపా నాయకులు సుంకవల్లి రాజేశ్, సీహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కామవరపుకోట, న్యూస్‌టుడే: సైబర్ నేరాల నియంత్రణకు విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని తడికలపూడి ఎస్సై వల్లీపద్మ అన్నారు. శనివారం రావికంపాడు పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. సైబర్ మోసం జరిగిన గంటలోపు బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎస్సై వల్లిపద్మ

రహదారులపై వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు

బుట్టాయగూడెంలో శివాలయం కూడలి వద్ద వేసిన రంబుల్ స్ట్రిప్స్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి నుంచి పట్టిసీమ వరకు కొత్తగా 365 బీబీ నంబరు జాతీయ రహదారి నిర్మిస్తున్న ప్రాంతం మినహా మిగిలిన పాత రోడ్లపై వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తున్నారు. బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం నుంచి పట్టిసీమ మీదుగా కొవ్వూరు వరకు గ్రామాల్లో గుర్తించిన ప్రమాదాలు జరిగే మలుపులు, కూడళ్ల ప్రదేశాల్లో రంగులతో కూడిన ఉబ్బెత్తుగా నమూనాలు (రంబుల్ స్ట్రిప్స్) వేస్తున్నారు. ప్రమాదాల నివారణ, వాహనాల వేగ నియంత్రణ, చోదకులను అప్రమత్తం చేయడానికి ఇవి దోహదపడతాయి. రోడ్డు భద్రతకు సంబంధించి నిర్వహణ పనుల్లో భాగంగా వీటిని వేస్తున్నట్లు ర.భ శాఖ జాతీయ రహదారుల విభాగం ఏఈ ఖాజా మొహినుద్దీన్ తెలిపారు.

దాత సాయం.. వెతలు దూరం

నిర్మించిన మరుగుదొడ్డి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నాలుగేళ్లుగా మరుగుదొడ్ల మరమ్మతులకు గురై రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు మార్లు ఉన్నాతాధికారులకు ప్రజలు విన్నవించినా ఫలితం లేదు. ఈ విషయం తెలుసుకున్న భూదేవిపేటకు చెందిన దాత బడిగంటి గంగారావు నేనున్నా అంటూ ముందుకొచ్చారు. సొంత ఖర్చులతో ఆసుపత్రి ఆవరణలో నూతన మరుగుదొడ్డిని నిర్మించి సమస్యను పరిష్కరించారు. దీంతో పాటు భూదేవిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి ఇన్వర్టర్, పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేశారు. చాగరపల్లి- భూదేవిపేట మధ్యలోని వంతెన మరమ్మతులు చేయించారు. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న గంగారావును మండల ప్రజలు అభినందిస్తున్నారు.

చిన్న తరహా పరిశ్రమలతో ఉపాధి

సదస్సులో మాట్లాడుతున్న వెంకటేశ్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: దేశంలో కోట్లాది మంది ప్రజలకు చిన్న తరహా పరిశ్రమలు ఉపాధి కల్పిస్తున్నాయని జంగారెడ్డిగూడెం యూబీఐ మేనేజర్ జి.వెంకటేశ్ అన్నారు. స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన చిన్న పరిశ్రమల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూబీఐ మేనేజర్ వెంకటేశ్ మాట్లాడుతూ వ్యాపారాలు ప్రారంభించడానికి బ్యాంకుల నుంచి రుణాలు ఏ విధంగా తీసుకోవాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు వి.హనుమంతరావు, సీహెచ్ రమాదేవి, శిరీష, బదరీనారాయణ, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి దాతలు సహకరించాలని ఎంఈవో టి.రామమూర్తి అన్నారు. టి.నరసాపురం ఉన్నత పాఠశాలలో చదివే 50 మంది క్రీడాకారులకు మధ్యాహ్నపువారిగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు అడపా నాగరాజు క్రీడా దుస్తులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగస్వామి, వ్యాయామోపాధ్యాయుడు రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

కావలెను
జంగారెడ్డిగూడెంలో JSR మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు
లైన్‌బోయ్స్ కావలెను
JSR మెడికల్ డిస్ట్రిబ్యూటర్
స్ట్రీట్ నెం: 100 డోర్ నెం: 437
సాయిబాలాజి టౌన్‌షిప్, జంగారెడ్డిగూడెం
కాంటాక్ట్: 94401 76115

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మండవల్లి, న్యూస్‌టుడే: విరామం లేకుండా నిరంతరం ప్రజలకు సేవలు అందించే పోలీసు సిబ్బంది వారి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడంలో అశ్రద్ధ చేయొద్దని ఎస్సై రామచంద్రరావు సూచించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో పోలీసులకు ఆరోగ్య నియమాలపై శనివారం అవగాహన కల్పించారు. శ్రమకు తగ్గ విశ్రాంతి శరీరానికి ఇస్తూ ప్రతిరోజు తగిన వ్యాయామం చేయాలన్నారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. అనంతరం అత్యవసర సమయంలో నిర్వహించే సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న ఎస్సై రామచంద్రరావు

మండవల్లి, న్యూస్‌టుడే: చదువుతో పాటు ఏదైనా క్రీడలో పట్టు సాధిస్తే భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మండవల్లి ఎస్సై రామచంద్రరావు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై పాఠశాల బృందంతో కలిసి హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించి గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి అంజలి ఘటించారు.

'సర్'లో తప్పిదాలు సరిదిద్దండి

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న లతీఫ్ పాషా

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సర్‌లో ఏర్పడిన తప్పిదాలను సరిదిద్దాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తహసీల్దార్ లతీఫ్ పాషాను కోరారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం సర్ ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో సర్ సర్వే తర్వాత సింగరాయపాలెం బూత్‌లోని సుమారు 132 ఓట్లు శ్రీహరిపురం పంచాయతీలోని చేవూరుపాలెంలోకి వెళ్లిపోయాయని, వాటిని తిరిగి సింగరాయపాలెం బూత్‌లో కలపాలని నాయకులు కోరారు. అయితే వారందరి నుంచి ఫారం-8 సేకరించి ఇవ్వాలని తహసీల్దారు సూచించారు. అధికారుల తప్పిదం వల్ల ఓట్లు వేరే బూత్‌కు వెళ్తే బీఎల్వోలు ఏమి చేస్తారని నాయకులు ప్రశ్నించారు. బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరిస్తే తప్పిదాలకు తావులేకుండా సమగ్ర పారదర్శక జాబితా తయారవుతుందని తహసీల్దార్ సూచించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మండలాధ్యక్షుడు బొప్పన సుందర రామయ్య, భాజపా నాయకులు కోటప్రోలు కృష్ణ, వైకాపా మండలాధ్యక్షులు బోయిన రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలు లేక.. జనం రాక

మొక్కుబడిగా ఓటు నమోదు ప్రత్యేక డ్రైవ్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాలు ప్రచురించడంతో పాటు అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కూడా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోలు అందుబాటులో ఉండాలని ఎన్నికల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అక్కడే ఉండి అభ్యంతరాలు స్వీకరించాల్సి ఉంది. ఓట్ల మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకూ అవకాశం కల్పించారు. అందుకు అవసరమైన ఫారాలు కూడా వారి వద్ద ఉండేలా ఏర్పాట్లు చేశారు. కానీ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బూత్ స్థాయి అధికారులు ఉదయం వచ్చి ఫొటోలు దిగి వెళ్లిపోవడం కనిపించింది.

ప్రొద్దుటూరులో లేని బూత్ స్థాయి అధికారి, ఓటరు జాబితా

పర్యవేక్షణ కరవు..

శనివారం ముసాయిదా ఓటర్ల జాబితాలు, ఫారాలతో అందుబాటులో ఉంటే ప్రజలు వచ్చి పరిశీలించుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. దీనికి ప్రజల నుంచి కూడా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదు. దీనివల్ల బీఎల్వోలు సాయంత్రం వరకు ఉండకుండా మధ్యలోనే వెళ్లి పోతున్నారు.

అస్తవ్యస్తంగా సమాచార బోర్డులు..

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కేంద్రం నెం, బూత్ స్థాయి అధికారి పేరు, ఫోన్ నెంబర్‌తో సమాచార బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే అవి తప్పుల తడకగానే ఉన్నాయి. మండలంలో ఒక పోలింగ్ కేంద్రం పెరగడంతో అన్ని నంబర్లు మారాయి. అయినా నంబర్లు మార్చలేదు. రెండేళ్ల క్రితం తొలగిన, మారిపోయిన వారి పేరు, ఫోన్ నంబరే ఉంది. దీంతో తమ పోలింగ్ కేంద్రం నంబరు తెలియక బోర్డుపై ఉన్న ఫోన్ నంబర్‌కు చేస్తే తాము ఎప్పుడో అక్కడ నుంచి వెళ్లిపోయామని చెప్పడంతో ఓటరు అయోమయంగా వెనక్కి తిరిగారు.

ఇదీ పరిస్థితి.. ➤ సింగరాయపాలెం బీఎల్వో మధ్యాహ్నం నుంచి లేరు.

➤ సింగరాయపాలెం వీఆర్ఏను పెదగొన్నూరు శివారు ఉప్పరగూడేనికి నియమించారు. మధ్యాహ్నం వరకు ఉండి ఏలూరులోని పీజీఆర్ఎస్‌కు అధికారిని కారులో తీసుకువెళ్లడానికి వెళ్లారు.

➤ ఊటుకూరు శివారు ప్రొద్దుటూరు బీఎల్వో లేరు. ఓటరు జాబితా అడిగితే.. ఓటరు జాబితా రాలేదని చెప్పారని పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. ఊటుకూరు కేంద్రానికి ఉదయం నుంచి అధికారి ఎవరూ రాలేదని ఉపాధ్యాయుడు తెలిపారు. దేవపూడిలోను బీఎల్వోలు కేంద్రం వద్ద లేరని, సచివాలయానికి వెళ్లాలని తెలిపారు. కొర్రగుంటపాలెంలో రెండు కేంద్రాలకు ఒక అధికారే ఉన్నారు. తహసీల్దార్ లతీఫ్ పాషాను సంప్రదించగా.. ఉదయం 40 మంది కేంద్రాల వద్ద ఫొటోలు దిగి పెట్టారని, వెంటనే పరిశీలించి కేంద్రాల వద్ద లేని వారిపై చర్యలు తీసుకుంటానని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి	:92940 00369
ముసునూరు	:93983 81268	చాట్రాయి	:80085 74700
కైకలూరు	:73060 88555	మండవల్లి	:81060 99008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి	:80085 74693

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు వెలమపేట 19వ వార్డులో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగునీరు ముందుకు సాగక దుర్గంధం, దోమలతో అవస్థలు పడుతున్నాం. **- కుమార్**

✔ డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీరంగం, శానిటరీ అధికారి, కైకలూరు**

కలిదిండి, న్యూస్‌టుడే: ? కోరుకొల్లు పాలెం రోడ్డులో, రాజేశ్వరీదేవి ఆలయం వెనక వీధిలో దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. **- సుబ్రహ్మణ్యం, కోరుకొల్లు**

✔ పని చేయని దీపాలు తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. **- రాఘవేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి**

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి: సీడీపీవో

కస్తూరిని సన్మానించిన విజయకుమారి, సిబ్బంది

ముసునూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సీడీపీవో విజయకుమారి అన్నారు. శనివారం ముసునూరులో అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో పాటు ప్రాథమిక విద్యపై సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుని, కాలానుగుణంగా పిల్లలకు బోధించాలన్నారు. అనంతరం కొర్లగుంట-2 అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న కస్తూరి పదవీ విరమణ సందర్భంగా ఆమెను సన్మానించి సేవలను కొనియాడారు. సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

హనుమంతుకు చంద్రబాబు అభినందనలు

చాట్రాయి, న్యూస్‌టుడే: తెదేపా చాట్రాయి మండల నాయకులు కంచర్ల హనుమంతరావు యూనిట్ ఇన్‌ఛార్జిల రెండు రోజుల శిక్షణలో పాల్గొనగా ఆయనకు జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ ప్రశంసా పత్రం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును హనుమంతరావు శుక్రవారం కలవగా క్షేత్ర స్థాయిలో తెదేపాను మరింత బలోపేతం చేయాలని కోరుతూ అభినందించారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అందుబాటులో లేని 15,118 మంది ఓటర్లు

మాట్లాడుతున్న సబ్ కలెక్టరు వినూత్న, హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో సర్ సర్వేలో 15,118 మంది ఓటర్లు అందుబాటులో లేరని నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న తెలిపారు. శనివారం నూజివీడు సబ్‌కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల తో సమావేశం నిర్వహించారు. ఈ నెల 31వ తేదీతో కొత్త ఓటర్ల నమోదు ముగుస్తుందన్నారు. బీఎల్‌వోలు పోలింగ్ బూత్‌లో ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఓటు లేని వారు తమ ఓటును తక్షణమే నమోదు చేసుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఆయా గ్రామాల, వార్డుల్లో ఓటర్ల జాబితాలను తనిఖీ చేసుకోవాలని కోరారు. విశాఖలో సెటిల్ అయిన వారికి అక్కడి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని 6వ దరఖాస్తు అందించాలన్నారు. విదేశాల్లో ఉన్నవారు కేవలం ఆయుధుడు మాత్రమే ఈ విధానంలో నమోదవుతున్నారు. అభ్యంతరాలు ఉంటే వెంటనే బీఎల్‌వో దృష్టికి తీసుకు రావాలి. బీఎల్‌వోలు నేరుగా ఎన్‌రోల్ చేయవచ్చని స్పష్టం చేశారు. కొత్త ఓటర్లు టెక్నికల్ ప్రాబ్లం వస్తే తల్లిదండ్రుల ఎపిక్ నంబర్ ఎన్‌రోల్ చేసే ఓటు ఇస్తారన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను 01.01.2026 ఓటర్ల జాబితా ప్రకారం ముందుకు వెళతామన్నారు. జనరల్ ఎలక్షన్‌ను సర్ అమలు అవుతుందని తెలిపారు. ఆదివారం అన్ని బూత్‌లకు ఆకస్మిక తనిఖీలు చేపడతామని, బీఎల్వోలు అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ముత్యాల కామేశ్, బద్రే ఇళయరాజా, జడ్పీటీసీ కృష్ణంరాజు, మాజీ కౌన్సిలర్లు శీలం రామయ్యారావు, పగడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయస్థానంలో ఆరోగ్య శిబిరం

ఐటీఐలో మాట్లాడుతున్న న్యాయమూర్తి అనూష

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నూజివీడు న్యాయస్థానం ఆవరణలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని కోర్టు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి, న్యాయమూర్తులు ఎంఎస్.వాణి, ఎం.శివప్రసాద్, ఒ.అనూష, కె.త్రిమూర్తి, శ్రీకుమార్ పర్యవేక్షించారు. ★ ప్రభుత్వ ఐటీఐలో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఒ.అనూష పర్యవేక్షణలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు ఐ.సత్యప్రకాశ్, న్యాయవాదులు గోపీనాథ్, నరేశ్, ప్రిన్సిపల్ పి.లలిత, ట్రైనింగ్ ఆఫీసర్ జేటీకే శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవండి

కలిదిండిలో కర పత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు

కలిదిండి, న్యూస్‌టుడే: రెండేళ్ల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాలని తెదేపా మండల అధ్యక్షుడు వల్లభనేని శ్రీనివాస చౌదరి, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కొల్లి నవీన్ కుమార్ ప్రజలను కోరారు. కలిదిండిలో 'నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు లంకా రత్నారావు, అంద్రాజు శ్రీనివాసరావు, తెదేపా గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ అస్లామ్ పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి బొంగు రవికుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఇంటింటా ప్రచారంలో భాగంగా ఈడేపల్లిలో శనివారం పర్యటించి ప్రగతి కార్యక్రమాలను తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు, బండారు రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

టెట్‌ను రద్దు చేయాలని ఆందోళన

సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను రద్దు చేయాలంటూ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం ఉపాధ్యాయులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. యూటీఎఫ్ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టెట్ తప్పనిసరి అయితే విద్యాహక్కు చట్టాన్ని సవరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక టెట్ పరీక్ష ఆఫ్ లైన్‌లో నిర్వహించాలని, అర్హత మార్కులు 35 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లా యూటీఎఫ్ సహాధ్యక్షుడు జీవీ రావు, జిల్లా కార్యదర్శులు అనూరాధ, వీరకోటి, జిల్లా ఆడిట్ సభ్యుడు కాసాని గాంగేయుడు, నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మండలాల అధ్యక్షులు బాబూరావు, రామచంద్రన్, పద్మకిశోర్ పాల్గొన్నారు.

ఎనిమిది నెలలుగా గొంతెండుతున్నా పట్టదా?

● నూజివీడు-విజయవాడ రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా ● స్తంభించిన ట్రాఫిక్

ఆందోళన చేస్తున్న మహిళలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఎనిమిది నెలలుగా తాగునీరు అందక గొంతెండిపోతున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమంటూ మహిళలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన ఘటన శనివారం సాయంత్రం ఆగిరిపల్లిలో చోటు చేసుకుంది. దాంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. ఆగిరిపల్లి కొండకాలనీ, పశువుల ఆసుపత్రి, యాదవ బజారు, సగర్ల బజారు తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు.. తమకు ఎనిమిది నెలలుగా తాగు నీరు సరఫరా జరగడం లేదంటూ నూజివీడు - విజయవాడ ప్రధాన రహదారిలో ఆగిరిపల్లి స్టేట్ బ్యాంకు కూడలి వద్ద మహిళలు ఖాళీ బిందెలతో ధర్నాకు దిగారు. ప్రతి రోజు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని, కనీస మౌలిక అవసరాలు తీర్చలేని స్థితిలో అధికార యంత్రాంగం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్, ఎస్సై హెచ్.నాగరాజు, ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చిట్టిబాబు, ఏఈ శివ నాగమణి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి అక్కడకు చేరుకుని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. సోమవారం వరకు సమయమిస్తే తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని అధికారులు చెప్పడంతో ఆందోళన కారులు ధర్నా విరమించారు.

తెలుగుకు పట్టం కట్టడమే 'గిడుగుకు' నిజమైన నివాళి

నూజివీడు చిన్నగాంధీ బొమ్మ సెంటరులో విద్యార్థుల ప్రదర్శన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: తెలుగు భాషకు పట్టం కట్టడమే గిడుగు రామమూర్తికి అందించే నిజమైన నివాళి అని ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావు తెలిపారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆగిరిపల్లి మెయిన్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషాభివృద్ధికి యువత నడుం బిగించాలన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భాజపా జిల్లా మాజీ కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆంగ్ల భాష ఎంత ముఖ్యమో, మన మాతృ భాష నేర్చుకోవడం అంతకంటే ముఖ్యమన్నారు. మధురమైన తెలుగు భాషపై పట్టు సాధించాలని సూచించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: తెలుగు భాషను గౌరవిస్తూ మన భాషలోని గొప్పతనాన్ని భావి తరాలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. శనివారం మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి గిడుగు రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆంగ్లం ధ్యాసలో పడి తెలుగును మరచిపోవద్దని సూచించారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మద్దాయికుంట ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. గిడుగు రామమూర్తి పంతులు, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పదకేళి క్విజ్ నిర్వహించారు.

చాట్రాయి, న్యూస్‌టుడే: తెలుగు భాషపై విద్యార్థులకు అవగాహన పెంచేలా చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించాలని ఎంఈవో-2 వీవీస్వీ బ్రహ్మచారి కోరారు. పోలవరం ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాష, క్రీడా దినోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి తెలుగు సాహిత్యంపై పుస్తకాలను బహుమతులుగా విజేతలకు అందించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మమత, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం పాఠశాలలో సంప్రదాయ వస్త్రధారణలో బాలలు

పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

ముసునూరు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెదేపా యువ నాయకుడు తులిమెల్లి రంగారావు అన్నారు. ముసునూరుకు చెందిన తలకొండ తిరుపతమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు విరిగిపోయి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం రూ.2,73,976 ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందిస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు.

వేదపాఠశాల కార్యదర్శిగా సుహాసిని

సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి శోభనాద్రి వేద శాస్త్ర పాఠశాల నూతన కార్యదర్శిగా ఇటీవల మరణించిన కార్యదర్శి సూరి శర్మ కుమార్తె సూరి సుహాసినిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆగిరిపల్లి శోభనాద్రి వేదశాస్త్ర పాఠశాల, మార్కండేయ సంస్కృత కళాశాల పునరుద్ధరణ సమితి కార్యవర్గ సమావేశం శనివారం వేదశాస్త్ర పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శి మాట్లాడుతూ.. వేదశాస్త్ర పాఠశాల అభివృద్ధి పథంలో నడిచే విధంగా కార్యవర్గ సభ్యుల సూచనలతో బాధ్యతలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో అధ్యక్షుడు ఆచార్య శలాక రఘునాథ శర్మ, ఉపాధ్యక్షుడు దోర్బల ప్రభాకర శర్మ, పేర్వేల రఘు, ఉపకార్యదర్శి యల్లాజోస్యుల సుబ్రహ్మణ్య దొరై, సభ్యులు దేవులపల్లి మధుసూధన శర్మ, సూరనేని పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

శిథిలమవుతున్న రెయిలింగ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సాగర్ జలాలతో కళకళలాడాల్సిన ఎన్నెస్పీ కాలువలు, వంతెనలు శిథిలావస్థకు చేరుతున్నాయి. కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి. పట్టించుకోవాల్సిన యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నూజివీడు ఓఅండ్ఎం డివిజన్ పరిధిలోని కాల్వల దుస్థితి ఇది. మండలంలోని గొల్లపల్లి - దేవరగుంట మధ్యలో ఉన్న వంతెన రెయిలింగ్ పూర్తిగా ధ్వంసమైంది. కాలువ మొతం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఎన్నెస్పీ అధికారులు స్పందించి కాలువలు, వంతెనలు, రెయిలింగ్‌ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నాడు ఆదర్శం.. నేడు అధ్వానం..



ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఒకప్పుడు నియోజకవర్గంలోనే పెదగొన్నూరు పశువైద్యశాల ఆదర్శంగా నిలిచింది. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి వైద్యుడి నియామకం లేక వెలవెలబోతోంది. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టు ఉన్నా ఎనిమిదేళ్లుగా నియమించలేదు. ప్రస్తుతం ముదినేపల్లి వైద్యులే ఇక్కడ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఉన్న ఒక్క లైవ్‌స్టాక్ అసిస్టెంట్(ఎల్ఎస్ఏ) సెలవు పెడితే ఇక తాళాలు తప్పని పరిస్థితి. దీనికి తోడు భవనం శిథిలావస్థకు చేరి కూలిపోవడంతో పాడి రైతులే చిన్న షెడ్డు ఏర్పాటు చేశారు. మందులకు చెదలు పడుతున్నాయని బయటే నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. ఇన్‌ఛార్జి వైద్యుడు క్రాంతికుమార్‌ను సంప్రదించగా.. ఎల్ఎస్ఏ సెలవు విషయం తన దృష్టికి వచ్చిందని, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

నిత్యం ప్రమాదాలే ఇక్కడ

చాట్రాయి, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెం రహదారిలో పెట్రోల్ బంకు ఎదుట గొయ్యితో నిత్యం ప్రమాదాలు పరిపాటిగా మారాయి. ఈ గొయ్యి వద్ద ఓ వైపు పెట్రోల్ బంకు, మరో పక్కన మద్యం దుకాణం ఉంది. రెండు వైపుల నుంచి వచ్చే వాహనాలను తప్పుకొనే యత్నంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం నీటితో ఉన్న గొయ్యి వద్ద ద్విచక్ర వాహనాలు రాకపోకల సమయాల్లో పక్క నుంచి వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ర.భ.శాఖ నూజివీడు డీఈ బాబూరావును వివరణ కోరగా కె.కె.రోడ్డు పూర్తి స్థాయిలో అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని తెలిపారు.

ఇబ్బందికరంగా తమ్మిలేరు వంతెన

చాట్రాయి, న్యూస్‌టుడే: తమ్మిలేరుపై విస్సన్నపేట-వెలగలపల్లి రహదారిలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుతోంది. వంతెనకు ఓ వైపు కోతకు గురైంది. వంతెన దిగువ భాగంలో ఇరువైపులా రక్షణ గోడ కూలిపోయింది. సమీపానికి వచ్చే వరకు ఇక్కడ కోతకు గురైన సంగతి గమనించక వాహనదారులు హడలిపోతున్నారు. సుమారు అయిదేళ్ల క్రితం ఇక్కడ వంతెన కోతకు గురైన చోట అత్యంత ప్రమాదకర పరిస్థితి నెలకొనడంతో కొన్ని రోజులు వాహనాల రాకపోకలను నిలిపేశారు. వంతెనకు దిగువనే సుమారు ఇరవై అడుగుల లోతులో తమ్మిలేరు ఉంది. ఇక్కడ వంతెన నిర్వహణ పనులపై ర.భ.శాఖ నూజివీడు డీఈ బాబూరావును వివరణ కోరగా రహదారి విస్తరణ పనుల సమయంలో మరమ్మతులు చేస్తామని తెలిపారు.

హరికృష్ణ లేనిలోటు తీరనిది

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి అభిమానులు

కైకలూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ చైతన్య రథ సారథిగా తండ్రి వెన్నంటే ఉంటూ తెదేపా అధికారం చేపట్టేందుకు హరికృష్ణ పడిన శ్రమ ఎనలేనిదని తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి, నందమూరి అభిమాన సంఘం గౌరవ అధ్యక్షురాలు పోలవరపు లక్ష్మీరాణి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు అన్నారు. తెదేపా, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక కలిదిండి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం మాజీ ఎంపీ నందమూరి హరికృష్ణ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నేతలు వీరాబత్తిన సుధ, పైడిమర్రి రాధాకృష్ణ, పడమట వాసు, కారుణ్య, రామస్వామి, రహీమ్, పాషా పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే సీఐటీయూ ధ్యేయం

మాట్లాడుతున్న డీవీ కృష్ణ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమమే సీఐటీయూ ధ్యేయమని ఆ సంఘ జిల్లా నాయకులు డీఎన్‌వీడీ ప్రసాద్, డి.వి.కృష్ణ తెలిపారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలోని కుశలవ పారిశ్రామిక కేంద్రంలో ఈ నెల 31న జరగనున్న ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమేరకు పారిశ్రామిక కేంద్రం గేటు వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూను గెలిపించాలని, 20 ఏళ్లుగా కుశలవ పారిశ్రామిక కేంద్రంలో కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేశామని, పరిశ్రమలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయించామని గుర్తు చేశారు. నాయకులు పెద్దిరాజు, కేవీకేఎస్ ప్రసాద్, బీఎస్ఎస్ శ్రీనివాస్, ఆర్.చంటి పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

బాల్యం నుంచి క్రమశిక్షణ అవసరం.. మండవల్లి, న్యూస్‌టుడే: బాల్యం నుంచే క్రమశిక్షణ, పరిశుభ్రతపై చిన్నారులకు తర్ఫీదు ఇవ్వాలని మండవల్లి మండల అంబేడ్కర్ అసోసియేషన్ నాయకులు ఎల్ఎస్. భాస్కరరావు, ఎం.సురేశ్ అన్నారు. శనివారం మండవల్లి అంగన్‌వాడీ కేంద్రం-2 చిన్నారులకు తెలుగు, ఆంగ్ల పదాలు కలిగిన ఛార్టులు, పలకలు అందించారు. బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ఆట పాటలతో కూడిన విద్య అందించాలని సూచించారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో పైరుకు మేలు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఎల్‌నినో పరిస్థితుల్లో రసాయన ఎరువులు వినియోగం కంటే సేంద్రియ ఎరువులు పిచికారీ చేసుకోవడం మేలని ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్ సూచించారు. బొమ్మినంపాడులో ఐసీఆర్పీ ప్రకాశ్ ఆధ్వర్యంలో సామూహికంగా సేంద్రియ పొటాష్ ద్రావణం తయారీపై శనివారం అవగాహన కల్పించారు. ఐసీఆర్పీలు సుధాకర్, పావని, సరిత పాల్గొన్నారు.

పాండు సేవలు అభినందనీయం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి పాండు మూడు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈవో-1, 2 రామారావు, నరేశ్‌కుమార్ కొనియాడారు. అల్లూరు పాఠశాల సముదాయంలో శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న పెదకామనపూడి పాఠశాల ఉపాధ్యాయుడు బొడ్డు పాండుకు అభినందన వీడ్కోలు, సత్కార కార్యక్రమం నిర్వహించారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: చినపాలపర్రుకు చెందిన గూటం నారాయణ వైద్య ఖర్చులు నిమిత్తం బొర్రా బాలసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొడాలి వినోద్ రూ.10 వేలు సాయం అందించారు. బీఎస్పీలో చురుగ్గా పనిచేసి బలహీనవర్గాల సమస్యల కోసం కృషి చేసిన నారాయణ నేడు పక్షవాతంతో ఇబ్బందిపడటం బాధాకరమన్నారు.

పార్టీకోసం పనిచేసేవారికి ప్రాధాన్యమివ్వాలని తీర్మానం

చాట్రాయి, న్యూస్‌టుడే: రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీకోసం పనిచేసే నాయకులకు ప్రాతినిధ్యం కల్పించాలని చాట్రాయిలో శనివారం నిర్వహించిన తెదేపా దళిత నాయకుల ఆత్మీయ సమావేశంలో తీర్మానించారు. నామినేటెడ్ పదవుల్లో ప్రత్యేక గుర్తింపు ఇచ్చి అధికారిక సమావేశాల్లో వేదికపై స్థానం కల్పించాలన్నారు. ప్రతి సమస్యలో మాదిగ, మాల అనే లేకుండా కలిసి కట్టుగా పని చేయాలని మూకుమ్మడిగా నిర్ణయించారు. తొలుత జాతీయ దళిత నేతలకు నివాళులర్పించి, చంద్రబాబు, లోకేశ్, పార్థ సారథి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు గార్లపాటి మారేశ్, నక్కా రాము, తేళ్ళూరి శేఖర్, కోట జోషి, కొమ్ము సృజనారావు, మోదుగు ముత్తయ్య, కొమ్ము ప్రసాద్, విజయరాజ్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu